స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ-92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 144 * హైదరాబాద్ 1-6-1963 శనివారము * 4 పేజీలు 7 నయాపైసలు

అంతర్జాతీయ కార్మిక మహాసభ

న్యూఢిల్లీ, మే 31: జెనీవాలో జూన్ 5 నుండి 27 వరకు జరిగే అంతర్జాతీయ కార్మిక 17వ మహాసభలకు వెళ్ళే భారత ప్రతినిధి వర్గానికి ఒరిస్సా కార్మిక వాణిజ్య హోమ్ శాఖల మంత్రి నీలామణి రౌత్‌రాయ్ నాయకత్వం వహిస్తారు. భారత ప్రతినిధి వర్గంలో కార్మికులు యజమానులు ప్రభుత్వ ప్రతినిధులు ముగ్గురేసి చొప్పున ఉంటారు. కార్మికుల ప్రతినిధులు ఆలిండియా ఎం. పి. ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు టి. వి. ఆనందం దక్షిణ రైల్వే ఉద్యోగుల సంఘ కార్యదర్శి డి. దుర్గావతీ రాజస్థాన్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి.

బిహార్ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం రద్దు

న్యూఢిల్లీ, మే 31: బిహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గాన్ని రద్దుచేస్తూ 24 మంది సభ్యులతో కూడుకున్న అడ్‌హాక్ కార్యవర్గాన్ని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య ప్రకటించారు.

అంతరంగిక కలహాలవల్ల బిహార్‌లో కాంగ్రెస్ సంస్థ బలహీనమవడం పట్ల కాంగ్రెసు అధ్యక్షులు తమ విచారాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సంస్థ విస్తృత ప్రయోజనాల దృష్ట్యా యిప్పటి కార్యవర్గాన్ని రద్దుచేసి దానిస్థానే అడ్‌హాక్ కమిటీని ఏర్పరచవలసి వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాదులలో ఐక్యతకు యి విజ్ఞప్తి చేశారు.

బి. ఎస్సి. (వ్యవసాయ) ఫలితాలు

బి. ఎస్సి. (వ్యవసాయ) 1

ప్యాసైనవారు: 1 2 3 4 5 6 7 8 11 13 14 16 17 19 20 21 22 23 24 25 26 28 30 31 32 33 35 36 37 40 41 42 44 45 46 47 48 49 51 52 57 58 60 62 63 72 73 74 75 79 80 84 85 86 91 కంప్లీటు చేసినవారు: 103 4 5 7 8.

బి. ఎస్సి. (వ్యవసాయ) 2

ప్యాసైనవారు: 117 18 19 20 21 22 24 25 26 27 28 30 31 34 37 41 42 54 63 70 72 78 79 80 81 82 85 86 88 89 91 92 కంప్లీటు చేసినవారు: 198 99 200 2 3 5 6 7 8 9.

బి. ఎస్సి. (వ్యవసాయ) 3

ప్రథమ శ్రేణిలో ప్రథముడు: 215 టి. పాపారెడ్డి, ద్వితీయుడు 227 సిహెచ్. శంకరయ్య.

ద్వితీయ శ్రేణి: 213 16 17 18 19 21 23 24 25 28 30 31 32 34 36 37 40 41 43 48 49 50 53 55 56 57 58 63 65 73 80 87 88 90 91 92 94 97 98 99 300 1 2 3 4 5 6 8 9 10.

307 నెంబరు అభ్యర్థి ఫలితం తరువాత తెలుపబడుతుంది.

స్థలాభావంవల్ల ఆయా సబ్జెక్టుల్లో మాత్రమే ఉత్తీర్ణులైన వారి నెంబర్లు ఇవ్వబడలేదు.

సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రేనింగ్ ఫలితాలు

(తెలంగాణా ప్రాంతం)

థియరీ, ప్రాక్టికల్స్‌లో ప్యాసయిన వారు: 1 నుండి 25 వరకు 27 28 30 నుండి 52 వరకు 54 నుండి 59 వరకు 61 నుండి 67 వరకు 69 70 నుండి 74 వరకు 77 79 80 84 85 90 93 95 100 3 4 5 9 13 14 15 17 22 24 27 31 32 33 34 35 37 38 41 42 43 44 46 47 48 49 51 52 53 55 57 60 65 66 67 69 173 నుండి 183 వరకు 185 నుండి 196 వరకు 200 నుండి 205 వరకు 207 8 9 10 12 13 15 16 19 22 24 25 27 29 31 33 34 35 36 37 39 40 41 43 48 నుండి 254 వరకు 256 నుండి 260 వరకు 262 264 నుండి 273 వరకు 275 నుండి 287 వరకు 390 నుండి 398 వరకు 400 1 2 3 5 7 9 10 11 413 నుండి 421 వరకు 423 24 25 27 28 29 30 31 33 35 36 38 39 40 41 42 43 45 46 47 48 49 52 54 55 56 57 58 59 461 నుండి 474 వరకు 477 78 79 80 81 483 నుండి 500 వరకు 502 నుండి 515 వరకు 518 నుండి 523 వరకు 526 నుండి 540 వరకు 542 43 44 46 47 549 నుండి 555 వరకు 557 58 59 62 63 67 69 70 71 74 78 79 80 81 83 87 589 నుండి 597 వరకు 599 నుండి 606 వరకు 608 9 611 నుండి 617 వరకు 619 20 623 నుండి 629 వరకు 631 32 33 34 636 నుండి 646 వరకు 649 651 నుండి 655 వరకు 657 59 60 61 62 64 65 66 67 69 70 73 75 77 78 81 82 684 నుండి 693 వరకు 695 96 97 99 701 5 707 నుండి 713 వరకు 715 17 720 నుండి 726 నుండి 729 30 31 33 34 35 36 38 740 నుండి 749 వరకు 751 53 56 57 61 62 63 65 66 67 68 69 71 72 73 75 76 79 780 నుండి 791 వరకు 794 96 97 98 99 801 నుండి 807 వరకు 809 10 11 13 15 18 19 22 27 28 29 30 31 32 37 38 39 41 44 45 46 47 48 50 51 53 54 55 57 58 60 61 62 65 66 67 870 నుండి 879 వరకు 882 883 నుండి 900 వరకు 903 నుండి 909 వరకు 911 నుండి 920 వరకు 922 23 26 28 29 34 36 940 నుండి 946 వరకు 949 50 52 54 56 58 62 58 71.

ప్రాక్టికల్స్‌లో మాత్రమే ప్యాసయినవారు: 26 29 53 60 68 75 76 78 81 82 83 86 87 88 89 91 92 94 96 97 98 99 101 2 6 7 8 10 11 12 16 18 19 20 21 23 26 28 29 30 39 45 50 54 59 62 63 64 70 71 97 98 99 206 11 14 17 18 20 21 23 26 28 30 32 38 42 44 45 55 61 63 388 89 99 404 6 12 22 26 32 34 37 44 50 51 53 60 75 76 82 501 16 24 25 41 48 56 64 65 68 72 73 76 77 82 84 86 88 98 610 18 21 22 30 35 47 48 50 56 58 63 68 71 72 74 76 79 80 83 94 98 700 2 6 14 18 27 32 39 50 52 54 55 58 59 64 70 74 77 78 92 93 95 800 8 12 14 16 17 20 21 23 24 25 26 33 34 35 36 40 42 43 49 52 56 59 63 64 68 69 901 21 24 27 31 32 33 37 38 39 53 57 59 60 63 64 67 69 70.

థియరీలో మాత్రం ప్యాసయిన వారు: 172 575 930 48 51 65.

కంప్లీటు చేసినవారు: 972 74 76 77 79 81 82 84 88 90 94 96 99 1000 4 6 7 9 11 14 15 16 17 19 20 21 24 25 26 27 28 29 35 36 37.

వివిధ కారణాలవల్ల ఈ దిగువవారి ఫలితాలు నిలిపివేయబడినవి.

184 246 47 560 703 4 28 902 10 55: 125 36 40 56 58 61 68 517 45 61: 288 నుండి 387 వరకు: 408 566 85 607 737 60 880 81 935 47.

1963-64 సంవత్సరంలో పన్ను మదింపు

ఆదాయ నివేదికలకు జూన్ 30 గడువు

న్యూఢిల్లీ, మే 31

పన్ను చెల్లింపదగు ఆదాయం వచ్చే వారందరూ 1963వ సంవత్సరపు ఆదాయం పన్ను చట్టంలోని 139వ సెక్షనులో పేర్కొన్న నిబంధనలను అనుసరించి నిర్ణీత ఫారంలో తమ ఆదాయ నివేదికను 1963-64వ సంవత్సరంలో పన్ను మదింపు నిమిత్తము ఈ సంవత్సరం జూన్ 30వ తేదీలోగా ప్రభుత్వానికి అందచెయ్యాలి. ఆదాయం పన్ను ఆఫీసరు కుదరభాస్తు పెట్టుకొన్నప్పుడు ప్రత్యేక సందర్భాలలో ఆయన ఈగడువు పొడిగించే అవకాశం ఉన్నది. సరియైన కారణం లేకుండా అనుమతించిన గడువు లోపలతమ ఆదాయ నివేదికను పంపని వ్యక్తులకు ఆదాయ పన్నుచట్టం క్రింద జుల్మానా విధించబడుతుంది,

ఈ ఆదాయ నివేదిక నిర్ణీత ఫారం ఏ ఆదాయం పన్ను వ్యవహారాల కార్యాలయం నుంచైనా ఉచితంగా తెప్పించుకోవచ్చును.

తుఫానుకు తూర్పు పాకిస్తానులో పదివేల మంది ప్రజల బలి

ఢాకా, మే 31

బుధవారంనాడు తూర్పు పాకిస్తాను లేపు పట్నం చిట్టగాంగ్ జిల్లాతీర తీర జిల్లాలకు తగిలిన తుఫాను వల్ల మరణించిన వారి సంఖ్య పదివేల వరకూ ఉంటుందని నేడు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఒక చిట్టగాంగ్ జిల్లాలోనే మూడువేల మంది మరణించారట.

అనధికార వార్తలనుబట్టిచూస్తే పదివేల మంది దాకా చనిపోవడంగాని, కనపడకుండా పోవడంగాని సంభవించిందట. బుధవారంనాటి తుఫాను బంగాళాఖాతపు తీరంపై 80 మైళ్ళ పొడవునగల ప్రదేశంలో నష్టం కలిగించింది.

ఢాకా, చిట్టగాంగ్‌లమధ్య విమాన, రైలు, రవాణా సౌకర్యాలు, తంతి సౌకర్యాలు కొంతవరకు నిన్న మరమ్మతు చేయబడి పనిలో పెట్టబడ్డాయి. తుఫానువల్ల నష్టపడిన ప్రాంతాలకు హెలికాప్టర్ల ద్వారా విమాన శాఖ డకోటాలద్వారా సహాయం అందజేస్తున్నారు.

అరటు మంగళవారం మబ్బులు పట్టాయి మధ్యాహ్నంనుండి వాన ప్రారంభమైంది. దానితో గాలికూడా మొదలైంది. సాయంత్రంనుండి అది తీవ్రమయిగాలిగా పరిణమించింది. రాత్రి పది గంటలనుండి తుఫాను మొదలు చెందింది. సముద్రం మీదనుండి పెద్ద శబ్దంతో గాలి వీచింది. కొన్ని వేల కిలోమీటర్లు ప్రయాణించిన శబ్ద వేగము ధ్వనించింది. ప్రజలు భయభ్రాంతులై ప్రార్థనలు సాగించారు. గంటకు 120 మైళ్ళ వేగంతో తుఫానుగాలి కోస్తా తీరమంతా 8 గంటలపాటు విరవిహారం చేసినట్లయింది.

కోక్స్‌బజార్ పౌర్ణమి రాత్రి 7 మైళ్ళ దూరానగల ఒక గ్రామంలోనే 200 మంది దాకా చనిపోయారని ఢాకా ఇంగ్లీషుపత్రిక విలేఖరి వ్రాశారు.

చిట్టగాంగ్‌లో తుఫానును స్వయముగా చూసిన ఒకవ్యక్తి రాత్రి 10 గంటలకు తుఫాను గాలివేగానికి ఇళ్ళపైకప్పులు లేచిపోయి కాగితాలవలె ఎగిరినట్లు చెప్పాడు. నీటి సప్లయి, విద్యుచ్ఛక్తి సప్లయి బందయి చిమ్మచీకటి వ్యాపించగా ప్రజలు కేకలు పెట్టుకుంటూ అటూ ఇటూ పరుగెత్తారు. రాత్రి 1-30 నుండి తెల్లవారుజామున 4-30 దాకా ఘోరమైన పరిస్థితిలో నగరం ఉన్నదట.

[ఇవర పేజి చూడుడు]

పాకిస్తాన్ నుమిత్రరాజ్యంగానే మేము పరిగణిస్తున్నాం

చైనా ఉపద్రవం పూర్తి ఆగ్నేయాసియాకు కలదని శ్రీ టి. టి. కె. వివరణ

లండన్, మే 31

చైనా ప్రమాదంనుండి భారత రక్షణకై యునైటెడ్ స్టేట్సు బ్రిటన్‌లనుండి కోరిన సైనికసామాగ్రిలో బాంబర్ విమానాలుగూడా కలవని భారత ఆర్థిక మరియు రక్షణ సమన్వయ శాఖమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తెలిపారు.

భారత రక్షణావసరాలపై బ్రిటిష్ మంత్రిమండలి కీలక సభ్యులతో రెండు రోజుల పాటు సంప్రదించినమీదట పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ కృష్ణమాచారి ఈ విషయాన్ని తెలిపారు.

భారతదేశానికి బాంబర్ విమానాలు ఉన్నాయని కాని ఈ విమానాల సంఖ్యను ప్రభుత్వం పెంచుకోదలుస్తున్నదన్నారు మీరు. భారత ప్రభుత్వము జలాంతర్గాముల అవసరలేదని రక్షణదళాలలోని నౌకాదళ విభాగం గూర్చి ఇంకా సమీక్షయాన్ని ఏమీ అడుగలేదని చెప్పారు.

భారతదేశంలో రష్యా సైనిక వ్యక్తులున్నారా? అన్న ప్రశ్నకు టి. టి. కె. మిగ్‌విమానాల ఉత్పత్తికి రష్యాతో కాంట్రాక్టు ఉన్నదని యీ కర్మాగార స్థాపన మరికొని ర్వహణకై కొంతకాలంపాటు రష్యన్ సాంకేతిక నిపుణులుఅవసరంకాగలదని తెలిపారు.

భారత తైల మరియు ఉక్కు పరిశ్రమలకు సంబంధించి కొందరు రష్యన్ సాంకేతిక జ్ఞులు పనిచేస్తున్నారని గూడా శ్రీ టి. టి. కె సూచించారు భారత సైనికుల అవసర ఆయుధ సామాగ్రి దొరికిన చైనా ప్రమాదాన్ని భారతదేశం తనకుతాను ఎదుర్కొనగలదని చైనా మరో మారు దాడి జరిపేఅవకాశమున్నా అది ఎప్పుడోచెప్పడం సాధ్యపడదని భారతదేశం చైనాను రెచ్చగొట్టగోదని అన్నారు.

చైనా ప్రమాదాన్ని గూర్చి ఇండియా-బ్రిటన్ యునైటెడ్ స్టేట్సుల మధ్య ఏకాభిప్రాయం ఉన్నదా అని ఒక విలేఖరి అడుగగా చైనా సైన్యాన్ని సరిహద్దులలో కేంద్రీకరిస్తున్నదనే విషయము బహిరంగమేనని ఈ ప్రమాదాన్ని అరికట్టగలిస్తున్నారని చైనా ఒక్క భారతదేశానికేకాదు ఆగ్నేయ ఆసియాకు నిరంతరం ప్రమాదమని టి. టి. కృష్ణమాచారి సమాధానమిచ్చారు.

భారతదేశానికి సైనిక సహాయాన్ని గూర్చి ఏమైనా షరతులుకలవా అనగా అట్టివేమీ లేవని ఇండియా-పాకిస్తాన్ సంబంధాలతో ఈ సైనిక సహాయం ముడిపడిలేదని అన్నారు, పాకిస్తాన్‌ను భారతదేశం శత్రురాజ్యముగాతలవడ లేదనిమిత్రదేశముగానే భావిస్తున్నదని అన్నారు వీరు.

శ్రీ కృష్ణమాచారి భారతదేశానికి ఆదివారంనాడు ఇక్కడినుండి బయలు దేరుతున్నారు.

బొటు ప్రమాదంలో 12 మంది మృతి

రాజాబాద్, మే 31

వారిసెలు నదిలో ఒక బోటు మునిగి నిన్న స్త్రీలు పిల్లలతోసహా పన్నెండుమంది మరణించారు. యీ బోటులో మొత్తం 34 మంది ప్రయాణీకులు ఉండిరి, వీరిలో 22 మంది రక్షింపబడినారు. ఇంతవరకు నీటిపాలైనవారి శవాలు దొరకలేదు.

సిలోన్‌కు టెలిగ్రాఫ్ చార్జీలు

కొలంబో, మే 31

రేపటినుండి సిలోన్‌కు టెలిగ్రాఫ్ చార్జీలు పెంచబడుతున్నది.

రామచంద్రపురం ఖారీ విద్యుత్ పరికరాల కర్మాగారం

ఏర్పాటుకై ఆర్థిక సాంకేతిక సహాయం గూర్చి త్వరలో సంతకాలు

న్యూఢిల్లీ, మే 31

భారత ఆర్థిక పారిశ్రామికాభివృద్ధి పథకాలకయి చెకోస్లవేకియా మరికొన్ని రుణాల కొద్దిరోజులలో ప్రకటింపగలదని చెక్ విదేశ వ్యాపార కార్పొరేషన్ అధ్యక్షులు జె. బోవాస్ నేడు తెలిపారు.

ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ హైదరాబాదుకు సమీపంలో రామచంద్రపురమందు ఖారీ విద్యుత్పరికరాల కర్మాగారానికయి చెకోస్లవాక్ సహాయం గూర్చి సంప్రదింపులు జరుగుతున్నాయని త్వరలో ఈ కర్మాగార స్థాపనకు ఆర్థిక సాంకేతిక సహాయం గూర్చి ఒప్పందంపై సంతకాలు జరుగగలవన్నారు బోవాస్,

రామచంద్రపురం కర్మాగారంలో చిన్న మరియు మధ్యరకం టర్బైన్‌లు ఆల్టర్‌నేటర్లు ఉత్పత్తి చేయబడుతవి. ఈ టర్బయిన్‌లు 12, 35, 55 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయగల శక్తిని కలిగి ఉంటాయి. తర్వాత దశలో ఈ కర్మాగారం నూరుమెగావాట్ల శక్తిని ఉత్పత్తి చేసేటర్బయిన్‌ల తయారు చేస్తుంది.

టర్బయిన్‌లు ఆల్టర్నేటర్ల తయారీకి నిపుణులయిన సాంకేతిక జ్ఞులు కావాలని ఇందుకయి వచ్చే జూలైలో హైదరాబాదు తిరుచిలలో 200మందికి శిక్షణ యివ్వగల కేంద్రాలు ప్రారంభింపబడుతాయని బోవాస్ తెలిపారు.

బెగ్లూర్ భోపాల్‌లలో ఇప్పుడు చెకోస్లవాక్ ఇంజనీర్లు శిక్షణ యిస్తున్నారు. భారతదేశం నుండి చెకోస్లవాకియా యొక్కవ ఇనుపఖనిజాన్ని కొనుక్కోదలుస్తున్నదని తీనిధని కొంత తగ్గిస్తే బాగు [illegible] పరిశీలిస్తున్నారు.

సుకర్నోటుంకు రహస్య చర్చలు

టోకియో; మే 31

ఇండోనీషియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో, మలయా ప్రధాని టంకు అబ్దుల్ రహమాన్‌లు నిన్నటి ఉదయము నుండి యిక్కడ చర్చలు ప్రారంభించారు. మలేషియా నిర్మాణ సమస్యపై జరుగుతున్న ఈ చర్చలు నిన్న గడచిన నేపు చాలా రహస్యముగా సాగాయి.

ఇరువురూ ఏమేమి చర్చించుకున్నారో ఎక్కడా బైటికి పొక్కడం లేదు. నిన్నటి రహస్య చర్చలకు ఇండోనీషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాండ్రియో, మలయా మంత్రి కవాజై బోహ్లు కూడా హాజరైనారు. జపాన్ విదేశాంగ మంత్రి ఇటయీ చర్చలు సాగుతున్నాయి. చర్చలను గూర్చి ఎవరూ ఏమీ చెప్పడము లేదు.

మళ్ళీ నేటి ఉదయం కూడా సుకర్నోటుంకు చర్చలు కొనసాగాయి. బహుశా రేపు ఇరువురూ సంయుక్త ప్రకటన చేస్తారని అనుకుంటున్నారు.

మలయా, సింగపూర్, బ్రూనీ, సారవాక్, ఉత్తర బోర్నియోల్ని కలిపి మలేషియాగా అవతరింపజేయాలన్న ఆంగ్లో-మలయన్ పథకాన్ని కొత్త తరహా వలస రాజ్య వైఖరిగా ఇండోనీషియా భావించి వ్యతిరేకిస్తున్న విషయం పాఠకులకు తెలిసినదే.

ఏకాఖలో ఉక్కు కర్మాగారస్థాపన

ప్రభుత్వము, డా॥ధర్మతేజ అవకాశాలు పరిశీలించాలని శ్రీ రఘునాథరెడ్డి సూచన

హైదరాబాదు, మే 31

విశాఖపట్నంలో ఉక్కు అలాయి కర్మాగారాన్ని ఏర్పాటుచేసే అవకాశాన్ని గురించి ఆలోచించడం దేశానికి మరి తప్రయోజనకరముగా ఉండగలదని రాష్ట్ర ప్రభుత్వానికి డాక్టరు ఆయ తిధర్మతేజకు నేడొక ప్రకటన ద్వారా పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. వి రఘునాథరెడ్డి సూచించారు.

శ్రీ ధర్మతేజ ఈ వారంలో విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ విశాఖపట్నంలో దుక్కఇనుము కర్మాగారం స్థాపన విషయం తానాలోచిస్తున్నట్లు ప్రస్తావించిన సంగతి శ్రీ రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యముగా ఉక్కుకర్మాగార స్థాపనకుప్రధానమైన అంశాలు ఇనుప ఖనిజాన్ని కర్మాగార స్థలానికి చేర్చడం, అవసరమైనబొగ్గును సంపాదించడం బైలిడిల్లా గనులలో ఇనుము లభిస్తుంది. ఈ ఇనుమునే జపానుకుకూడా ఎగుమతిచేస్తు సంకల్పించారు. జపానును దీ సరుకును తెచ్చే నౌకల్లోనే బెంగాల్ - బిహార్ బొగ్గుగనులనుండి బొగ్గును విశాఖపట్నం చేర్చడానికి వినియోగిస్తే రవాణాఖర్చుకొంత తగ్గుతుంది. కాగా డా॥ ధర్మతేజ ఎలాగూ ఒక దుక్కఇనుము కర్మాగారము స్థాపించదలుస్తున్నందున ఆయన ఒక నౌకాకుపెనికి అధిపతిఅయి ఉన్నందున ఈ

(చివరిపేజి చూడుడు)

వాటిపై చర్యలు తీసుకోవటం ప్రారంభించాయని ఆ మంత్రిత్వశాఖ గుర్తించింది.

వరదల సమయంలో జిల్లా అధికారులు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి రాష్ట్ర ప్రభుత్వానికు ఆ మంత్రిత్వశాఖ కొన్ని సూచనలు చేసింది.

వరదలనుంచి రక్షణకు చతుస్సూత్రి కార్యక్రమం

రాష్ట్రప్రభుత్వాలకు కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖ సిఫారసు

న్యూఢిల్లీ, మే 31

వరదలు వచ్చే కాలానికి ముందుగానే వరదలను అరికట్టటానికీ, వరద బాధితులకు సహాయము చేయటానికీ చర్యలు తీసుకోవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ కోరింది.

దీనివలన మానవుల కష్టాలను, ఆస్తిపాస్తులకు నష్టాన్ని చాలావరకు తగ్గించవచ్చని ఆ మంత్రిత్వశాఖ చెప్పింది.

వరదల సమస్యను పరిష్కరించాలంటే సర్వదా జాగరూకతతో వుండటము అవసరమనీ, ఈ సవాలును సమర్థతతో ఎదుర్కొనాలంటేఅందుకై సమగ్ర కోవలసిన చర్యలను గురించి ముందుగా పథకాలు వేసుకోవటం అవసరమనీ ఆ మంత్రిత్వశాఖ వివరించింది.

ఇందుకుగాను ఆ మంత్రిత్వశాఖ చతుస్సూత్ర కార్యక్రమాన్నొకదాన్ని సిఫారసు చేసింది. వరదలు రాకముందే ప్రస్తుతమున్న ఆనకట్టలను సర్వేచేసి, వాటిని బలపరచటానికి చర్యలు తీసుకోవాలని ఆ కార్యక్రమంలో సూచించింది.

వరదలను గురించి ప్రజలను హెచ్చరించటానికి తగిన విధానాన్నొకదాన్ని ప్రవేశపెట్టాలని గ్రామస్థులు, వారి పశువులు నుండడానికై ఎత్తాటి మండపాలను యేర్పాటుచేయాలనీ రాష్ట్రాలను కోరటమైంది. వరదలు రాకముందే-కీలక ప్రదేశాలలో ఆహార పదార్థాలు, మేత, దోమ్లు మొదలైనవాటిని నిలవచేయాలని గూడా రాష్ట్రాలను అడగారు.

అత్యవసర వరద నివారణ కార్యక్రమాలను ఉధృతంగా అమలుపరచటానికి తోడు ప్రస్తుత అమలుపరచబడుతున్న కార్యక్రమాలలోని లోటుపాటులను సరిదిద్దటానికి ప్రత్యేకం శ్రద్ధవహించాలనీ, మాన్సూన్ వర్షాలు కాలు రాకముందేతగుజాగ్రత్త వహించాలనీ కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ తెలిపింది.

కేంద్ర ప్రభుత్వం యిదివరకు చేసిన సూచనలను రాష్ట్ర ప్రభుత్వాలు సమ్మతించాయనీ, వాటిలో కొన్ని

ముందక పదం [కేరళ]లోని పూర్ హోం ఆసుపత్రికి, దానిలో పరికరాలను యేర్పాటు చేయటం, భవనాలలో స్వల్పమార్పులు కొనసాగించటానికి, రూ 3,600 మొదటి పర్యాయం గ్రాంటు యివ్వబడింది. అంతేగాక ఆ ఆసుపత్రిసిబ్బందిజీతాలు విద్యార్థుల స్టయిపెండ్, యితర అవసరాల కొరకు రూ 26,870 గ్రాంటు యివ్వబడుతుంది.

కాశ్మీర్ సమస్య:

తీవ్రరిగా ఇరాన్ రాజు షా పాక్ ప్రజలకు ఆమోదమట?

కరాచీ పత్రిక "డాన్" కొత్త పాట

టెహరాన్, మే 31

కాశ్మీర్ వివాదం పరిష్కారానికి ఇరాన్ రాజు షా ప్రయత్నిస్తున్నట్లు టెహరాన్ వార్తా పత్రికలు పేర్కొన్నాయి.

భారత-పాకిస్తాన్ దేశాలు రెండూ ఇరాన్‌తో సత్సంబంధాలు కల్గిఉన్నందున షా ఆ ఉభయ దేశాల మధ్య మధ్యవర్తిత్వం నెరపుతున్నారనీ "బయ్‌షాద్" అను పత్రిక పేర్కొన్నది.

మరో పత్రిక కూడా పైవిధంగానే పేర్కొన్నది.

ఇరాన్ అధికారులు, టెహరాన్‌లోని భారత-పాకిస్తాన్ అధికారులు ఈ వార్తపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

"డాన్" కొత్త పాట

కాశ్మీర్ వివాదంలో షాను మధ్యవర్తిగా నియమించాలని కరాచీ పత్రిక "డాన్" నిన్న సూచించిందని రాయిటర్ సంస్థ తెలుపుతున్నది.

పాకిస్తాన్-ఆఫ్ఘాన్‌ల మధ్య ఒక ఒప్పందం కుదుర్చుకోవడానికై షా మధ్యవర్తిత్వ ప్రయత్నాలు సఫలమైనందుకు ఆయన్ని ప్రశంసిస్తూ డాన్ ఇలా వ్రాసింది,

"షాను మధ్యవర్తిగానే కాకుండా తీవ్రరిగా కూడా ఉండేందుకు పాకిస్తాన్ ప్రజలకు ఆమోదమే"

రు. 116 వేల కేంద్ర ప్రభుత్వ గ్రాంటు

నాల్గు ఆస్పత్రులలో మంత్రసానుల శిక్షణకుగాను

న్యూఢిల్లీ, మే 31

సమాజ వికాస కార్యక్రమ క్రింద మంత్రసానులకు శిక్షణ యివ్వటానికిగాను నాలుగు అసుపత్రులకు భారత ప్రభుత్వం రూ 1,16,870 సహాయపుగ్రాంటును మంజూరు చేసింది. గ్రామీణ ప్రాంతాలకుగాను మంత్రసానులకు శిక్షణ యివ్వటానికై తృతీయ ప్రణాళిక పథకం క్రింద ఈ గ్రాంట్లు యివ్వబడినాయి.

విద్యార్థులకు హాస్టల్ భవనాలను నిర్మించటానికిగాను ఘట్టప్రభ (మైసూర్)లోని కర్నాటకు పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్‌కు, అంగమారీ (కేరళ) లిటిల్ ఫ్లవర్ అసుపత్రికి, త్రివేండ్రం (కేరళ)లోని శ్రీరామకృష్ణ ఆశ్రమ ఛారిటబుల్ ఆసుపత్రికి ఒక్కొక్కదానికి రూ 30,000 మొదటిపర్యాయముగ్రాంట్లుయివ్వబడినాయి

పూర్నియా జిల్లాలో నూనెగనులు

పూర్నియా, మే 31

పూర్నియా జిల్లాలో నూనెకై అన్వేషిస్తున్న ఆయిలు మరియు ఖనిజవాయువు ఫీల్డు యూనిట్టు లిమోర్ తానా ప్రాంతంలో పదమైళ్ళ స్థలమందు ఇంధన తైలం లభ్యంకాగలదని కనుగొన్నారు. ఈ జిల్లాలోని రౌతాహట్ ప్రాంతంలోను నూనెగనులు ఉన్నటుల తొలుత తేలినది.

పోప్ పరిస్థితి

వాటికన్ సిటి, మే 31

పోప్ ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించి మరణాసన్నస్థితిలో ఉన్నాడని తెలుస్తున్నది.

చైనా-పాకిస్తాన్ సరిహద్దు కమిషను

పెకింగులో తొలి సమావేశం

హాంగ్ కాంగ్, మే 31.

చైనా-పాకిస్తాన్‌లు సమష్టిగా ఏర్పరచుకున్న సరిహద్దు కమిషన్ నేడు తొలిమారుగా పెకింగ్‌లో సమావేశమైనది. ఈ కమిషన్ చైనా-పాకిస్తాన్ సరిహద్దు సమస్యపై సర్వేఏర్పాట్ల గూర్చి ఈ సమావేశంలో చర్చించింది.

కమ్యూనిస్టు డిటెన్యూల పిటిషన్ల కొట్టివేత

బొంబాయి, మే 31

భారత రక్షణ నిబంధనల క్రింద తమ నిర్బంధాన్ని చాలంటిస్తూ 19 మంది కమ్యూనిస్టు డిటెన్యూలు పెట్టుకున్న పిటిషన్‌ల బొంబాయి హైకోర్టు నేడు కొట్టివేసింది.

PAY-DAY IS SAVINGS DAY

Purchase

FASHIONS CONCESSION COUPONS

DISCOUNT 10%-15%-20%

FROM ANY BRANCH OF

FASHIONS ELECTRIC DRY-CLEANERS

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత పైన పేర్కొన్న కారణము వల్ల స్త్రీ పురుషులు ధములైన గుప్త రోగములు వచ్చిన యెడల 42 సం॥ లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (GOVT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యవ్వనము ను, పుష్టిని పొందగలరు. మీ పెట్టి న కోరము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. షరా! ఆదివారము నాడు కూడా తెరువబడియుండును.

సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి సాయంత్రము 8 వరకు.

మేనేజర్ కులీప్ మెడికల్ హాల్

(1947 స్థాపితము)

నాంపల్లి చమన్, సయీదియాలాండ్ ఎదుట, పబ్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్ - (ఆం. ప్ర.)

ప్రకటన

ఇంటిగ్రేటెడ్ బి. డి. ఎస్. కోర్సు ఇతర రాష్ట్రములకు సీట్ల రిజర్వేషన్

మద్రాసు మెడికల్ కాలేజీ, మద్రాసు డెంటల్ బింగ్‌లో 1969 జులై 1వ తేదీనుండి ప్రారంభించబడుచున్న ఇంటిగ్రేటెడ్ బి. డి. ఎస్. కోర్సు మొదటి సంవత్సరం సెషన్ 1969 జులైలో మద్రాసు, జమ్ము మరియు కాశ్మీర్ రాష్ట్రములు మినహా ఇతర రాష్ట్రములకు చెందిన అభ్యర్థులనుండి రిజర్వులోవున్న రెండు సీట్ల కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రవేశమునకు దరఖాస్తులు మరియు ప్రవేశమునకు సంబంధించిన అన్ని సమాచారముల కొరకు కార్యదర్శి సెలక్షన్ కమిటీ, మద్రాసు మెడికల్ కాలేజి మద్రాసు-తిరువాన్మియవలెను.

2. విద్యాయోగ్యతలు, వయస్సు మొదలగు వాటి పూర్తి వివరములను ప్రాస్పెక్టసునుండి పొందవచ్చును. ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారములకు, సెక్రటరీ సెలక్షన్ కమిటి, మద్రాసు మెడికల్ కాలేజీ, మద్రాసు-3 పేర 0-50 న. పై. కాస్డు ఇండియన్ పోస్టల్ ఆర్డర్ జతపరచి అభ్యర్థులు ఏ కోర్సుకు దరఖాస్తు చేయుచున్నది పేర్కొని అట్టి రిజిస్టేషన్ కంటె స్వంత అడ్రసుతో (0-35 న. పై) స్టాంపు కవరు సైజు (10" × 4") జతపరచి పంపవలెను. పోస్టల్ ఆర్డర్ పైన 1-5-63 కు పూర్వపు తేదీవేసి వుండకూడదు. ఇంటిగ్రేటెడ్ బి. డి. ఎస్. కోర్సుకు ప్రవేశమునకు అభ్యర్థులు ప్రియూనివర్సిటీ పరీక్ష బేసిక్ గణితములు సాధారణ సైన్సు ఇచ్చి కములతో ఫిజికల్ సైన్సులతో ప్యాసయియుండి మరియు సరియైన వైద్యపరమైన సర్టిఫికెట్లలో గ్రేడ్ "బి" కంటె తక్కువ లేక ఒక సబ్జెక్టులో గ్రేడ్ "ఎ" మిగతా సబ్జెక్టులలో "సి" గ్రేడ్ లేక గ్రేడ్ విష్ ఒక సబ్జెక్టులో గ్రేడ్ "సి" క్లాస్ ఇతర వైద్యక సబ్జెక్టులలో ప్యాసయినవారు మాత్రమే అర్హులు. హరిజనులు, నిమ్నవర్గపు అభ్యర్థులకు యీ గ్రేడ్ పద్ధతి వర్తించదు.

3. సైన 2వ పేరాలో చెప్పినబడిన ప్రకారం ప్రియూనివర్సిటీ పరీక్ష ప్యాసయి అనిపిలరీగా ఇతర వాటిలోఫిజిక్స్, కెమిస్ట్రీ మెయిన్ సబ్జెక్టులుగాను లేక బాటనీ లేక జాలజీ మెయిన్ సబ్జెక్టులుగా న్యూ రెగ్యులేషన్స్‌లో బి. ఎ. లేక బి. ఎస్ సి పరీక్ష ప్యాసయిన అభ్యర్థుల విషయము గూడా పరిశీలించబడును. అయితే అభ్యర్థులు మొదటి సంవత్సరం బి. డి. ఎస్. కోర్సుకు (ఇంటిగ్రేటెడ్ కోర్సు మొదటి సంవత్సరం) పూర్తి సంవత్సరం సర్వీసులో ప్యాసవలెను. అట్టి గ్రాడ్యుయేట్లకుకూడా ఆంగ్లములో వినాయింపు వుండును.

4. వయస్సు: 1-7-1969 తేదీకు అంతకుముందు 15 సం॥ 9 మాసముల వయస్సు పూర్తి కానట్టి అభ్యర్థులు మాత్రమే యీ కోర్సులో ప్రవేశము నకు అర్హులు. నిర్ణీతమైన వయస్సు మీరితికి వినాయింపు మంజూరీలేదు.

5. ఇంటిగ్రేటెడ్ బి. డి. ఎస్. కోర్సులో ప్రవేశమునకు దరఖాస్తులు పంపుటకు అఖరి తేది 15-6-1969 శనివారం సా॥ 5-0 గం. పేర్కొనబడిన తేది గడువుకు తరువాత వచ్చిన దరఖాస్తులు నిరాకరించబడును.

81 బ్రాడ్‌వే రోడ్
మద్రాసు - 8
తేది: 25-5-63

ఎ.బి. మరికర్
డైరెక్టర్ ఆఫ్
మెడికల్ సర్వీసెస్

శోభకృత్ సం॥ జ్యేష్ఠ శు॥ దశమి
రా॥ 3-4 ఉ॥ ప॥ 12-20
రా॥ వ॥ 9-44 మొ॥ 11-31 వరకు
(శాలివాహన శకము: 11-8-1888)
1-6-1968 శనివారము

" ఇది బ్రహ్మ వసిష్ఠునకు
న్నదయుండై చెప్పె
నతఁడు నారదునకు
సంవిదితం బుగ సేసి
నమ్ముని మదాత్మకుం
దేట పటిచె మహనీయ
కృపన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

1 జూన్ 1968

శని వారము

హిందీని రుద్దడానికి ప్రయత్నాలు

—(o)—

ఇటీవల హైదరాబాదు నగరములో కేంద్ర ప్రభుత్వ దేశీయ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి అధ్యక్షతన దక్షిణ మండలంలోని రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగినది. ఈ సమావేశములో దక్షిణ రాష్ట్రాలయందు ప్రభుత్వ వ్యవహారాల స్థాయిలో హిందీని ప్రవేశపెట్టుటకు తీసుకొన వలసిన చర్యలను గురించి ఆలోచించినట్లు తెలియుచున్నది. దక్షిణ భారతరాష్ట్రాల యందు అధికార స్థాయిలో, పరిపాలన విషయాలయందు హిందీని ప్రవేశపెట్టుటకు అవసరమైన మార్గాలను గురించి ఆలోచించడానికి రాష్ట్రాల ప్రతినిధులతో ఒకసంఘము నియమించవలెనని గూడ అనుకొనినట్లు పత్రికా వార్తల వలన తెలియుచున్నది. ఈ వార్తలు హిందీయేతర ప్రాంతాల ప్రజలకు ప్రత్యేకించి దక్షిణ భారత ప్రజలకు ఆందోళనను కలిగించక తప్పవు. పార్లమెంటులో అధికార భాషల బిల్లును ఆమోదించిన సందర్భమున లేచిన దుమారము యింకను పూర్తిగా తగ్గిపోనేలేదు; అప్పుడే తిరిగి భాషా వివాదానికి సంబంధించిన ఆలోచనలు జరుగడము, అందుకు సంబంధించినవార్తలు ప్రకటించబడుటము, వాద ప్రతివాదాలకు అవకాశము కలుగడము నిజముగా దురదృష్టకరము.

హిందీ భాష మాతృ భాషకాని వారి అభీష్టానికి వ్యతిరేకముగా హిందీని బలవంతముగా ప్రవేశపెట్టుట జరుగదనియు యెన్ని సంవత్సరాలయినప్పటికిని ప్రబల హృదయ పూర్వక సమ్మతి లభించిన నాడే హిందీ అధికారభాషాస్థానాన్ని అలంకరించ గలదని భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పదే పదే ఉద్ఘాటించినారు. శ్రీ నెహ్రూగారి వాగ్దానానికి అనుగుణముగా 1965 తరువాత గూడ నిరవధికముగా అధికార స్థాయిలో ఆంగ్ల భాషను కొనసాగించడానికి వీలుగా అధికార భాషల బిల్లు ఆమోదించబడినది. కాని ఆచరణలో మాత్రము కేంద్రప్రభుత్వము హిందీవాదుల దురభిమానానికి, సామ్రాజ్యవాద మనస్తత్వానికి లొంగిపోవుచున్న సూచనలు కనబడుచున్నవి. కేంద్ర ప్రభుత్వ విధానము వలన రెండు విపరీతమైన పరిణామాలు కలుగక తప్పవని పించుచున్నది; ఒకటి-హిందీ మాతృభాషగా కలిగిన మూడు నాలుగు రాష్ట్రాల నుండి ఇంగ్లీషు పూర్తిగా తొలగించబడగలదు; ఇక రెండవది-కొద్ది సంవత్సరాలలోనే మనకు తెలియకుండగనే దొడ్డిదారి ద్వారా దక్షిణ భారత రాష్ట్రాల పరిపాలనావ్యవహారాలయందు హిందీ జొరబడగలదు.

హిందీ పట్ల పక్షపాతాన్ని ప్రత్యేకమైన అభిమానాన్ని వహించుచున్నదని చెప్పుటకు తగిన చర్యలన్నిటిని కేంద్రప్రభుత్వము అమలు జరుపుచున్నది. ఇందుకు ఉదాహరణముగా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలయందు ఇంగ్లీషుతో పాటుగా హిందీని ప్రవేశపెట్టుటను పేర్కొనవచ్చును. యూనియన్ సర్వీస్ కమిషన్ పరీక్షల యందు హిందీని ప్రవేశపెట్టి హిందీ ఘనతను కృత్రిమముగా పెంచుటకు కేంద్ర ప్రభుత్వము ఉద్దేశించినది; యిటువంటి తళుకులను చూచి అయినా దక్షిణ రాష్ట్రాల ప్రజ హిందీని పఠించగలరని కాబోలు. కాని యిందువలన చాల నష్టాలు సంభవించగలవని మేము యిదివరకు యెన్నోసార్లు హెచ్చరించియున్నాము. దక్షిణ రాష్ట్రాల పరిపాలనా విషయములందు హిందీని ప్రవేశపెట్టడానికి జరుగుచున్న ఆలోచనలు గూడ యెంత మాత్రమును అభిలషణీయము కాపని మా అభిప్రాయము. మరొక యిరువది సంవత్సరాలకాలము తరువాత దక్షిణ రాష్ట్రాలలో హిందీ నేర్చుకొన్న వారి సంఖ్య పెరుగగలదు; హిందీ భాష గూడ యిరువది సంవత్సరాల కాలములో కొంత అభివృద్ధి నొందగలదు. అప్పుడు తీరికగా హిందీస్థానాన్ని గురించి ఆలోచించ వచ్చును.

నేపాల్ రాష్ట్రమండలిసభ్యత్వం

మాజీప్రధాని టంకాప్రసాద్ నిరాకరణ

ఖాట్మండ్, మే 31

నేపాల్ మాజీ ప్రధాని ఆచార్య టంకాప్రసాద్ ప్రస్తుతానికి రాష్ట్రమండలి సభ్యత్వం స్వీకరించడానికి అనేక హేతువులవల్ల తన అసమర్థతను వెల్లడించాడు

ఇంతకుముందు రాష్ట్ర మండలి సభ్యత్వ ప్రమాణం స్వీకరించనివారికి నిన్న ప్రమాణ స్వీకారోత్సవంఏర్పాటు చేయబడింది. దానికి ఆచార్య టంకాప్రసాద్ హాజరు కాలేదు.

ముందుపటి నేపాలీ కాంగ్రెసుప్రభుత్వములో హోంమంత్రిగా పనిచేసిన శ్రీసూర్యప్రసాద్ ఉపాధ్యాయకూడా రాష్ట్రమండలి సభ్యత్వాన్ని నిరాకరించారు.

కేరళ టీ, రబ్బరుతోటల కార్మికులు

మూడేళ్ళ బోనస్‌గా 2 కోట్ల 50 లక్షల రూపాయల చెల్లింపు

త్రివేండ్రం, మే 31

కేరళలోని టీ తోటలు, రబ్బరు తోటల్లో పనిచేసే 2 లక్షల మంది కార్మికులకు 1960 నుండి 1962వరకు మూడేళ్ళ బోనస్ క్రింద 2 కోట్ల 50 లక్షల రూపాయలు ధనము లభించనున్నది.

గత ఏడాదిగా ఈబోనస్ సమస్య అపరిష్కృతంగా ఉంటూ వచ్చింది.

యెమెన్‌లో రాజకీయ సంస్థల నిర్మాణంపై నిషేధం

కైరో, మే 31

యెమెన్ లో అన్ని రాజకీయ పక్షాలూ, సంస్థలూ ఏర్పాటును నిషేధిస్తూ యెమెన్ అధ్యక్షుడు అబ్దుల్లా ఎల్ సలాల్ నిన్నటి డిక్రీజారీచేశాడు.

ప్రభుత్వ లక్ష్యాలకు ఆశయాలకు విరుద్ధమైన ఆదర్శాలను ప్రచారము చేయడానికి ఉద్దేశించే రాజకీయసంస్థల స్థాపనమే యీ డిక్రీద్వారా నిషేధించబడిందిగాని వాంఛిక, సాంస్కృతిక, మత సంస్థల స్థాపనం నిషేధించబడ లేదనికూడా తెలుపబడింది.

జహీరాబాదుకు డ్రైయినేజ్ మంచినీటి పథకాలు

65 శాతం ఖర్చు అప్పుగా ఇవ్వడానికి ప్రభుత్వం సంసిద్ధత

జహీరాబాదు, మే 31

జహీరాబాదుకు డ్రైయినేజి, మంచినీటి సౌకర్యాలు కల్పించడానికి పథకాలను గురించి బుధవారం జరిగిన టౌన్ మున్సిపాల్టీ సమావేశంలో పరిశీలన జరిగింది.

ఈ పథకాలు అమలు పరచడము కోసం రెండు శాతం ధనాన్ని ప్రభుత్వం అడ్వాన్సుగా ఇవ్వడానికి అంగీకరించింది. ఈ ధనం తిరిగి 20 సంవత్సరాల్లో చెల్లించాలి. ఈ ప్రతిపాదనను మున్సిపాల్టీ పరిశీలించింది మిగిలిన 35 శాతం ధనాన్ని మున్సిపాల్టీ పెట్టుకోవాలి.

ప్రభుత్వం ఇవ్వజూపిన 65 శాతం అప్పును దాని షరతుల్ని ఆమోదించడానికి మున్సిపాల్టీ ఆమోదించింది.

ఈలోగా స్కీము అమలును గురించిన వివరాలకు అంచనాలకై సర్వే జరిపించబడుతుంది.

—×

శ్రీ కె. సత్యనారాయణ సేవలకు పురపాలక సంఘం ప్రస్తుతి

హైదరాబాదు, మే 31

పన్నుల అధికారి (సికింద్రాబాదు డివిజన్) శ్రీ కె. సత్యనారాయణ నిజాయితీతో అమోఘమైన సేవల చేశారని హైదరాబాదు పురపాలక సంఘం స్థాయి కమిటి ప్రస్తుతించింది. శ్రీ కె. సత్యనారాయణ గుంటూరుకు డిప్యూటి కమీషనరుగా బదిలీ అయ్యారు.

శ్రీ సత్యనారాయణ సికింద్రాబాదు డివిజన్‌లో పన్నుల అధికారిగా పదవి స్వీకారంచేసిన అనతికాలంలోనే సికింద్రాబాదులో దాదాపు 17 లక్షల రూపాయల పన్నులు వసూలుచేసి రికార్డు స్థాపించారని ఈ సంఘం ఒక తీర్మానంలో పేర్కొన్నది.

యు.పి.లో బలవంతాన రక్షణనిధి వసూళ్లు

అ॥మోహ ఉపఎన్నికల ఫలితానికి కారణమని

శ్రీ మహావీర్ త్యాగి

ఇందోర్, మే 31

దేశాన్ని అంతర పరిస్థితి ఎదుర్కొన్న తొలిదినాల్లో జాతీయ రక్షణ నిధి వసూళ్ళకు అపరిమితమైన బలవంతము జరిగిందని బ్రిటిష్ హాయాంలో కూడా ఇంత బలవంతం జరిగినట్లు విని ఉండలేదని పార్లమెంటు కాంగ్రెసు సభ్యుడు శ్రీ మహవీర్ త్యాగి నిన్న విమర్శించారు.

బలవంతాన రక్షణనిధి వసూలు చేయడం యు. పి. లో సాగినంతగా మరెక్కడా సాగలేదనీ రక్షణనిధి వసూళ్ళకు అధికారులు వినియోగించిన పద్ధతులు తనను అస్తవ్యస్త పరిచాయనీ ప్రజలను క్రుద్ధుల్ని చేశాయనీ కూడా శ్రీమహావీర్ త్యాగి అన్నారు.

ఈ పరిస్థితివల్ల కూడా యు. పి.లో ప్రజలు పరిపాలనా యంత్రాంగంపట్ల విముఖులయినారని ఈ ప్రభావమే కాంగ్రెసు అభ్యర్థి అ॥మోహాలో ఓడిపోవడానికి కారణమైందని శ్రీ మహావీర్ త్యాగి అభిప్రాయము వెల్లడించారు.

క్లాడీక్రిస్టియన్ అంత్యక్రియలు

శ్మశానంవద్ద కొట్లాటలు

జార్జిటౌన్, మే 31

బ్రిటిష్ గయానా పార్లమెంటు సభ్యుడు క్లాడీక్రిస్టియన్ భవన క్రియలు నిన్న జరిగినప్పుడు శ్మశానంవద్ద రెండుభిన్న రాజకీయ పక్షాల మధ్య జరిగిన కొట్లాటలో పోలీసు బాష్పవాయువును ఉపయోగించాల్సి వచ్చింది.

ఈకొట్లాటల్లో 7 గురు గాయపడ్డారట. వారిని ఆసుపత్రిలో చేర్చారు.

ప్రధాని చెడ్డి జగన్ నాయకత్వాన గల పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ కేంద్రములో రెండు వారాలక్రితం క్లాడీ క్రిస్టియన్ గుండెపోటు వ్యాధికి గురైనాడు. ఆతడు గత బుధవారం నాడు ఆసుపత్రిలో మరణించాడు.

—×

కరీంనగర్ మున్సిపాల్టీ చవుక ఇండ్ల కేటాయింపు సలహా సంఘం

హైదరాబాదు, మే 31

కరీంనగర్ టౌన్ మునిసిపాల్టీ క్రింది చవుక ఇండ్ల కేటాయింపుసలహా సంఘం పునర్నిర్మించబడింది. దీనికి ఇప్పుడు కలెక్టరు అధ్యక్షుడుగాను డిప్యూటీ కలెక్టరు ఉపాధ్యక్షుడుగాను ఉంటారు. ఈసలహా సంఘంలోని అనధికార సభ్యులు శ్రీ తిరుపతిరావు, శ్రీ ఆనందరావు, శ్రీ ఎ. వి. రమణరావు.

ఇండియాలో కుష్ఠువ్యాధి నివారణ

బ్రిటిష్ సంఘంచే 11వేల పౌన్‌ల చెల్లింపు

న్యూఢిల్లీ, మే 31

1963లో కుష్ఠువ్యాధి నివారణకు 16దేశాలలో మొత్తం పౌ.69,000లు బ్రిటిష్ కుష్ఠురోగుల సహాయ సంఘం (బెలా) చెల్లించినది. ఇందు 11వేలు ఇండియాలో ఖర్చయింది. "కుష్ఠురోగులకు ఆశ్రయము ఇచ్చే కేంద్రాలూ; వెల్లూరు ఆస్పత్రిలోని ఆచార్య పాల్ బ్రాండ్ వంటి శస్త్రచికిత్సానిపుణులూ ఇంకా అవసరముగా ఉన్నాయి.

ఆహార లోపం వస్తుతూ కుష్ఠువ్యాధికి దగ్గర చుట్టరికమని పరిశోధనలద్వారా తెలిసినది. సరయిన- పుష్టికరమైన ఆహారం తినని వారికి సులభముగా యీవ్యాధి వస్తుందనీ దానికి కావలసిన నిదర్శనలు ఇండియా,ఆఫ్రికాలతో దొరికినవట. పైగా ఇట్టి రోగులకు ఎంతమంచి మందు ఇచ్చినా త్వరగా పని చెయ్యడటరూడ. మంచి ఆహారము ఇస్తే ఈరోగులలోను రులు త్వరగా సుగుణమిచ్చి వ్యాధి ఇంకా క్లిష్టము కాకుండా చేసిన సుదర్శాలున్నవి.

బాలల వైద్యుడు

మాస్కో, మే 31

1910 లో రష్యాలో మొట్ట మొదట బాలల ఆస్పత్రిని నెలకొల్పిన డాక్టరు ఆచార్య గిడోర్గీ స్పెరాన్‌స్కీ 90 వ జన్మదినోత్సవం యిటీవల మాస్కోలో జరిగింది.

ఆయన బాలలకు ఉచితంగా వైద్యం చేసేవారు. ఆరోజుల్లో అది అసాధారణ విషయమేనని చెప్పాలి. ఈ ప్రసిద్ధ వైద్యశాస్త్రవేత్త బాలల వ్యాధుల గురించి దాదాపు 100 గ్రంథాలు వ్రాశారు. అవి అనేక భాషలలోకి అనువదించబడి పోలియట్ దేశంలోనూ, విదేశాలలోనూ వైద్యవిద్యార్థులకు పాఠ్యగ్రంథాలుగా వుపయోగపడుతున్నాయి.

వృద్ధుడైనా ఆచార్య స్పెరాన్‌స్కీ ఇప్పటికీ మంచి ఆరోగ్యం సరదాగా వుంటున్నారు.

రచయిత కర్తవ్యం

శ్రీ నిడుదవోలు వెంకట్రావు ప్రసంగం

హైదరాబాదు, మే 31

రచయిత అహర్నిశలూ పని చేసి విజ్ఞానాన్ని అందించే ఉత్తమ సృజనాత్మక కృషిసలపాలి అని శ్రీ నిడదవోలు వెంకట్రావు ఆంధ్రవిశ్వసాహితి ఆధ్వర్యాన 25 వ వారికున జరిపిన రచయితల సమావేశంలో ఉద్ఘాటించారు. రచయితల సమావేశానికి శ్రీ పోతుకూచి సాంబశివరావు అధ్యక్షత వహించారు. శ్రీ నిడదవోలు వెంకట్రావుకు ఆంధ్రవిశ్వసాహితి పక్షాన సన్మానపత్రం కార్యదర్శి శ్రీ చంద్రమౌళి సమర్పించారు. పోతుకూచి సాంబశివరావు శ్రీ నిడదవోలు వెంకట్రావు చేసిన బహుముఖ భాషాసేవ కొనియాడి, శాలువసమర్పించి సత్కరించారు.

శ్రీ పి.వి. రాజగోపాల్ (ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసరు) రాజకీయాలు సాహిత్యం-అనే విషయముపై ప్రసంగించారు. ప్రభుత్వము సృజనాత్మక రచనల్లో జోక్యం కల్పించుకోరాదని రచయితకు పూర్తి స్వాతంత్ర్యముండంది తీరాలని అన్నారు. సామాన్య మానవుని మరచిపోకుండా తన ఊహాతలంనుంచి కిందకువచ్చి, సామాన్యుని ఉన్నతుని చేయగలిగినదో అది రచయిత ఉత్తమబాధ్యతగా పరిగణింపవచ్చు. ముఖ్యంగా ప్రజాస్వామ్య యుగంలో యీనాడు అది అత్యవసరం అన్నాడు.

శ్రీ వై.వి. రెడ్డి రచయిత భావుకతకు యుద్ధమూ లేక శాంతియా మూలకారణం అన్న అంశంపై ప్రసంగించారు.

—×

నాగాయుండగులు-అస్సాం రైఫిల్స్ మధ్య కాల్పులు

ఇంఫాల్, మే 31

నాగాయుండగులు మరియు అస్సాం రైఫిల్స్ గస్తీబృందం మధ్య జరిగిన కాల్పులలో ముగ్గురు నాగావిద్రోహులు మరియు ఇద్దరు రైఫిల్ మెన్‌లు గాయపడినారు. ఈ సంఘటన మే 28 వ తేదీన తోషాంగ్ గ్రామంవద్దజరిగింది. 11గురునాగాయుండగులు అరెస్టు చేయబడినారు కూడా; మూడు రైఫిళ్ళు ఒక బ్రెస్‌గన్ నాగావిద్రోహుల నుండి స్వాధీనం చేసుకోబడినవి.

జామీన్‌పై రాంచందర్ సింగ్ విడుదల

హైదరాబాదు, మే 31

రోషన్ ఖానం అపహరణ కేసులోని ప్రధాన నిందితుడయిన రాంచందర్ సింగును జామీనుపై విడుదల చేయవచ్చని నగర మూడవ మేజిస్ట్రేటు శ్రీ యాదగిరి నిన్న ఉత్తర్వు ఇచ్చారు.

నిందితుడు రాంచందర్ సింగు తరపున శ్రీయుతులు పూల్ చంద్ సింగు, దీప్ సింగు అను ఇద్దరు చెరి ఐదువేల రూపాయలు జామీనుఇచ్చారు.

జామీనుపై సికింద్రాబాదు జైలు నుండి నిందితుని విడుదల చేయాలని ఉత్తర్వుఇస్తూ, నిందితుడి నుండి అనే మొత్తానికి అతని స్వంతపూచీపై ఒక జామీను తీసుకోవాలని మేజిస్ట్రేటు ఆదేశించారు.

జామీన్‌పై విడుదల అయిన తరువాత షెషన్సు కోర్టుకు హాజరుకావడానికి మినహాయించి పీర్ జాదాగూడాను వదలి వెళ్ళరాదని మేజిస్ట్రేటు ఆదేశించారు.

నిందితుడు రాంచందర్‌సింగు హైదరాబాదు పోలీసుమేరలలోనికిప్రవేశించరాదన్న షరతుపైననే జామీన్ ఇవ్వాలని హైకోర్టునిన్న ఆదేశించింది.

కెన్యా నూతన మంత్రిమండలి

నైరోబి, మే 31

జూన్ 1వ తేదీన అధికారం స్వీకరించనున్న కెన్యా నూతన ప్రధాని జోమో కెన్యాట్టా నిన్న తన మంత్రివర్గాన్ని ప్రకటించాడు.

కానుపటం ప్రధాన కార్యదర్శి టాంబోయా న్యాయరాజ్యాంగ వ్యవహారాల మంత్రిగానియమింపబడ్డాడు. కానుపటం ఉపాధ్యక్షుడు జగింగా ఒడింగా హోం మంత్రిగాను జేమ్స్ గిచురూ ఆర్థిక ప్రణాళికా మంత్రిగానూ ఏర్పాటయ్యారు.

గుంటూరులో శ్రీ కవిరాజమోహన్ సన్మానసభ

గుంటూరు, మే 31

శ్రీ రామమోహన ఆయుర్వేద కాలేజి భవనములో గత వారము జరిగిన ఆంధ్రప్రదేశ ఆయుర్వేదమహామండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజమోహన్ సన్మాన సభకు, ఆయుర్వేదాచార్య శ్రీ శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ ప్రాణాచార్య డా॥డి.రంగాచార్యులు సభను ప్రారంభించారు. జిల్లా మండలి కార్యదర్శి శ్రీ పుల్లాపంతుల గవరయ్య శ్రీ మోహన్‌కు సన్మాన పత్రం సమర్పించారు.

సభాధ్యక్షులు తమ సుభాషణలో రెండు దశాబ్దములలో ఆయుర్వేదోద్యమములో వచ్చిన పటిష్టత, ప్రత్యేక కార్యక్రమము, మహామండలి సంఖ్యాబలము వివరించి దీనంతటికి శ్రీ కవిరాజమోహన్ దీర్ఘాయుఫలితమేనని యిట్టి వారిని సన్మానించుట సంతోషదాయకమని అన్నారు.

సభాప్రారంభకులు శ్రీ రంగాచార్యులుగారు తమ 40 పండ్ల ఉద్యమ అనుభవములను సంగ్రహముగాచెప్పి మొట్టి స్థితిలోను సమాజము ఇప్పుడున్నంత యింతబలవత్తరముగాకన్పించలేదన్నారు. విప్రగ్రామ శ్రీ వల్లూరు సుబ్బారావు ప్రసంగమునందు శ్రీ మోహన్ ఉద్యమ నిర్వహణ సాహసోపేతమైనదని, క్రమబద్ధమైనదని,ఆయుర్వేద పునర్నిర్మాణములో శాస్త్రీయ దృష్టితో అందరి ఆమోదము పొందగలుగుచున్నదని, విజ్ఞానవంతుల సలహా సూచనలు విడనాడక వారిని గౌరవించుట, అనుభవవైద్యుల క్రమశిక్షణ, విజ్ఞానాభివృద్ధుల ప్రబోధములు నిత్య కార్యక్రమముగా పొందాతనముతో అన్ని రంగములలో తాము చేయుచున్న కృషి చరిత్ర ప్రసిద్ధముకావలసినదేనని పలికారు. శాసన మండలి సభ్యులు శ్రీ జాచినసుబ్బారావుమాట్లాడుచూ శ్రీ మోహన్ గ్రామవైద్యుల యెడ చూపిన ఆదరము, వర్ణనాతీతమన్నారు. భిషగ్రత్న శ్రీముదిగొండ లింగమూర్తి అనువంశిక వైద్యకుటుంబానికి చెందిన శ్రీ మోహన్ సన్మానము ముదావహమని అభినందించారు.

శ్రీ అవనిగడ్డ నాగభూషణంగారు కార్యకర్తలకు ప్రోత్సాహమిచ్చి, కష్టసుఖములుపరిశీలించుటలో శ్రీమోహన్ గల్యులన్నారు దుర్గాఫార్మశీ ప్రొవ్రయిటరు డా॥ కె.వి.యన్.అవధానులు శ్రీ నుల్లెల శోభనాచల చక్రవర్తి శ్రీదేవి నరసింహాచార్యులు శ్రీకొండపనేని చలమయ్య శ్రీ డి. రాధాకృష్ణమూర్తి, సిరిపురపు సేతుమాధవరావు, శ్రీ గాదె కృష్ణమోహన్, నాతాని వెంకట సుబ్బారావు మొదలైనవారు ప్రసంగించారు. శ్రీ టి. విశ్వనాథం నూతన వస్త్రములు బహూకరించారు. శ్రీ లక్ష్మీపతి గురుకుల విద్యార్థులు, ప్రాంతీయఆయుర్వేద మెడికల్ ప్రాక్టీషనర్లు శ్రీ యేబళ్ళ రామకృష్ణ,రమేష్ బాబు మొదలయినవారంతా పుష్పమాలలు సమర్పించారు. అల్పాహార విందు జరిగిన తరువాత సభముదిసింది.

యంత్రాల పరికరాలసప్లయికి జెకోస్లావేకియాతో ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, మే 31

భారతదేశంలోని మూడు భారీ ప్రభుత్వ పరిశ్రమలకు యంత్రాలు పరికరాలు సప్లయి చేసేందుకుయి జెకోస్లోవేకియాతో నిన్న ఒప్పందంమీద సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం ప్రకారం సప్లయి అయ్యే యంత్రాలు, పరికరాలూ 9 కోట్ల విలువగలవి.

1959లో కుదిరిన ఇండో-జెకోస్లావేకియా ఆర్థిక సహాయతా ఒప్పందం ప్రకారం యీ యంత్రాల సప్లయి ఉద్దేశించబడింది. ఆ ఒప్పందాన్ని అనుసరించి 28.1 కోట్ల రూపాయలవరకు జెకోస్లావేకియా ప్రభుత్వం భారతదేశానికి సాయపడుతుంది.

నిన్న సంతకాలు జరిగిన ఒప్పందం వల్ల రాంచీలోని భారీ యంత్ర పరికరాల కర్మాగారానికి రాంచీలోనే ఉన్న ఫౌండ్రీఫోర్జు ప్లాంటు తృతీయ దశా నిర్మాణానికి, తిరుచిలో హైప్రెషర్ బాయిలర్ ప్లాంటు ఏర్పాటుకు జెకోస్లావేకియా నుండి యంత్రాలు పరికరాలు సప్లయి అవుతాయి.

ప్రేగ్‌లోని జెకోస్లోవ్యోర్గు సంస్థ అధ్యక్షులు జె. బోన్స్, మెసర్స్ ఇండియన్ కార్పొరేషన్ అధ్యక్షులుడా॥ ఎ. నాగరాజారావు, భారీ విద్యుత్పరికరాల సంస్థ అధ్యక్షులు శ్రీ కె.వి. సూర్యారావు కంట్రాక్టులమీద సంతకాలు చేశారు. భారతదేశంలోని జెకోస్లావేకియా రాయబారి డా॥ ఇవాన్ రోహల్ ఇలిచ్, కేంద్ర భారీ పరిశ్రమలశాఖ అదనపు కార్యదర్శి శ్రీ టి. స్వామినాథన్‌లు కూడా హాజరయ్యారు.

రాంచీలోని యంత్రపరికరాల కర్మాగారం తొలిదశలో ఏటా 10 వేల టన్నుల యంత్రపరికరాలు తయారు చేయబడుతాయి. రాంచీలోని ఫౌండ్రీ ఫోర్జు ప్లాంటు ద్వారా భారీయంత్రనిర్మాణ కర్మాగారానికి అవసరమయిన కాస్టింగులు, ఫోర్జింగులు తయారవుతాయి. తిరుచిలో ఏర్పాటయ్యే హైప్రెషర్ బాయిలర్ కర్మాగారములో తొలిదశయందు గంటకు 200 టన్నుల ఆవిరిని ఉత్పత్తి చేయశక్తిగల 12బాయిలర్లు తయారవుతాయి. ఆ దుర్లో ఫిట్టింగులు, పంపులు, ఇతర అనుబంధ పరికరాలు కూడా తయారవుతాయి.

910కోట్ల తపాలా సరుకుల బట్వాడా

క్రిందటేడు పశ్చిమ జర్మనీ

తపాలాశాఖ కృషి

బెర్లిన్, మే 31

పశ్చిమజర్మనీలో ఫెడరల్ పోస్టాఫీసు శాఖలలో రైల్వేల తరువాత ఎక్కువ మంది పనిచేస్తున్నారు. తపాలాశాఖలలో పనిచేసేవారిసంఖ్య 4,38,189. వీరిలో ఒకలక్షా 39వేల 805మంది మహిళలు అంటే జర్మనీలో పనిచేసేవారిలో ప్రతి 14వ వ్యక్తి తపాలాశాఖకి చెందిన వారన్నమాట. ఇవిగాక 10వేల 500 తపాలాపెట్టెలు 5లక్షల 888 పబ్లిక్ టెలిఫోనులు ఉన్నాయి. నగదున జర్మనీలో ప్రతి 20వేల మంది వ్యక్తులకి ఒక పోస్టు ఆఫీసు నడపోస్టాఫీసు ఉంది. నిరుడు జర్మనీలో 100కోట్ల పొట్లములు బరువుగల 910కోట్ల ఉత్తరాలు సరుకులు బట్వాడా అయాయి. అంటే 20 టన్నుల సరుకు తీసుకెళ్ళగల 24,250 వేగన్లు 485 గుర్రపుబళ్ళు సామానులు నేరవేశాయన్నమాట.

(ఫ్లోబల్)

5 గురు ఆస్ట్రేలియా ఉన్నిపారిశ్రామిక నిపుణుల రాక

ఇండియాలో 6నెలల పాటు మకాం

న్యూఢిల్లీ, మే 31

దేశరక్షణ అవసరాలను ఎదుర్కొనడంలో భారత ఉన్నిపరిశ్రమకు సహకరించేందుకుగాను ఆస్ట్రేలియానుండి ఐదుగురు ఉన్నిపారిశ్రామిక నిపుణులు నేడిక్కడికి వచ్చారు.

తక్కువదం ఇండియాలో ఆరు నెలల పాటు ఉంటుంది. కాలంలో పథకము క్రింద ఆస్ట్రేలియా ప్ర

టెండర్ నోటీసు నెం. 36

దిగువ నుదాహరించిన పనికి భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ స్టేట్ పి. డబ్ల్యు. డి., రైల్వేలు, ఎమ్. ఇ. ఎస్.లలో రిజిస్టరయిన కంట్రాక్టర్ల నుండి ప్రాజెక్టు ఇంజనీర్ సింథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్టుచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	కాంట్రాక్టు విలువ	ధరావతు విలువ	టెండరు ఫారము విలువ	టెండరు పెట్టే విధానము	టెండరు వేయవలసిన గడువు తేది
కూకట్‌పల్లి సింథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు హౌస్ షెడ్‌లో 1 లక్ష గ్యాలన్ల శక్తిగల ఆర్. సి. సి. పవర్ పౌడ్ రిజర్వాయరు నిర్మాణం.	1.20 లక్షలు	3,000/-	రు. 5-10	రు. న.పై 8 వెలలు	

1. టెండర్లు 1-7-68 సా॥ 3-30 గం. వరకు అందజేయవలెను.
2. టెండర్లు 1-7-68 సా॥ 4-00 గం. దిగువ సంతకం చేసినవారిచే తెరువబడును.
3. రేట్లు, స్పెసిఫికేషనులతో టెండర్ ఫారములు 14-6-68 నుండి 28-6-68 వరకు ఉ॥ 10-00 నుండి సా॥ 3-30 వరకు పని రోజులలో అమ్మబడును.
4. ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్లు పంపించగల కంట్రాక్టర్లు మాత్రమే పనికి టెండరు చేయుటకు అర్హులు.
5. ఎమ్. డి. ఎస్. ఎస్. ప్రకారం పనిని నిర్వహించవలెను.
6. గెలుపొందిన కంట్రాక్టర్ పనిపొందిన (7) రోజులలోపు ప్రాజెక్టు అధికార్లచే నిర్ణయించబడిన ప్రకారం అగ్రిమెంటుబాండు వ్రాసి యివ్వవలెను.
7. కోరబడిన డిపాజిట్ పైకము "ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్" పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ నందు చెల్లించవలెను. పై వారి పేర డ్రాఫ్టుల ద్వారా కూడా పైకం చెల్లించవచ్చును. అయితే చెక్కులు అంగీకరించబడవు.
8. టెండర్ డాక్యుమెంట్లు పొందేముందు కోరేయెడల రాష్ట్ర పి. డబ్ల్యు. డి. రైల్వేలలో తమ రిజిస్ట్రేషన్ కాపీని పంపించవలెను.
9. లయటి ప్రదేశములలోని కంట్రాక్టర్లు టెండర్ డాక్యుమెంట్లు పొందదలచే యెడల టెండర్ డాక్యుమెంట్ల ఖరీదు చెల్లించిన మణియార్డరు రసీదును జతపరచి సరైన సమయంలో అందజేయవలెను. పోస్టల్ రవాణాలో అయ్యే అవస్యములకు యీ సంస్థ బాధ్యత వహించదు.

ఇండియన్ డ్రగ్స్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్ తరఫున

తేది: 28-5-68 "గాంధిభవన్" హైదరాబాద్ దక్కన్ — (టి. వీర్‌నాథ్‌రాయ్) ప్రాజెక్టు ఇంజనీర్.

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్, న్యూఢిల్లీ

(భారత ప్రభుత్వముచే నడపబడు సంస్థ)

మిశ్రమజాతి మొక్కజొన్నను పెంచే, లేక ఉత్పత్తి చేసే ఉత్సాహవంతులైన వ్యవసాయదారులు తమ పేర్లను నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ (భారత ప్రభుత్వముచే నడపబడు సంస్థ) తో నమోదు చేసుకొనుటకు వారి వద్ద నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. విత్తనాలను తమంతట తాము విక్రయించడానికి ఏర్పాటుచేసుకొనే వ్యవసాయదారులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. ఇతర వివరాలకు జనరల్ మేనేజర్, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్, ఇ-19, సౌత్‌ఎక్స్టెన్షన్, పార్టు II, న్యూఢిల్లీ - 16 అనే చిరునామాకు వ్రాయండి.

DA-68/108.

రెడ్డి విద్యార్థి వసతి గృహము
హనుమాన్ టేక్డి - హైదరాబాదు

ప్రకటన

రెడ్డి బాలుర మరియు బాలికా వసతి గృహములో ప్రవేశముకోరు విద్యార్థులు రు. 30-00 డిపాజిటుపంపి 25 జూన్ 1968 తేదీలోగా దరఖాస్తులు పెట్టుకొనవలెను. 25 జూన్ తరువాత లేట్ ఫీజుతో దరఖాస్తులు స్వీకరించబడును.

ఉపకార వేతనముకోరు విద్యార్థులు 0-50 న. పై. చెల్లించి 15 జూలై 1968 లోగా దరఖాస్తులు పెట్టుకొనవలెను. ఆ తరువాత దరఖాస్తులు స్వీకరించబడవు.

ఇట్లు,
ఎమ్. ఎన్. రెడ్డి
కార్యదర్శి

6 వ సంయుక్త వారం

బి. ఆర్. ఫిలిమ్స్:

గుమ్‌రాహ్

నిర్మాత, దర్శకుడు: బి. ఆర్. చోప్రా. సంగీతం: రవి.

సంభాషణలు: అక్తరుల్ ఇమాన్.

తా: ఆశోక్‌కుమార్, మాలాసిన్హా, సునీల్ దత్.

దిల్‌షాద్ హైదరాబాద్ — అజంతా సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

మరియు గుల్జార్ — బొరంగాబాద్.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల

లాటిన్ అమెరికా దేశాలలో చైనా కుతంత్రాలు

పెకింగ్‌నుంచి వెలువడే "చైనీస్ యూత్ డైలీ" పత్రిక గత సంవత్సరం ఏప్రిల్ మాసంలో బొమ్మలతో కూడిన లాటిన్ అమెరికా భౌగోళిక పటం ఒకటి ప్రచురించింది. ఈప్రాంతంలోని దేశాలు సాధించిన రాజకీయ పురోభివృద్ధిని గురించి చైనాయువకులకు వివరించడానికే ఈ పటం ప్రచురించబడింది.

ప్రతిదేశ పటం పైన ఒక గుర్తు - సిడికలి, కొడవలి పట్టుకొన్న చెయ్యి, తుపాకీ పుచ్చుకున్న చెయ్యి - ముద్రించారు. మొదటిది అభివృద్ధి నిరోధక సైనిక పరిభుత్వానికి వ్యతిరేకంగా జరిపే పోరాటానికి చిహ్నం. రెండోది కార్మికులు ఆ ప్రాంతంపై అధికారం సంపాదించడానికి జరిపే పోరాటానికీ, మూడోది ప్రజల సాయుధ విప్లవానికి చిహ్నాలు. ప్రజా ఉద్యమాలు రేగే దశలో ఉన్నదీ చిహ్నాల మూలముగా వివరించబడింది. పెకింగ్ దృష్టిలో అర్జెంటైనా, ఈక్వెడార్‌లు మొదటిదశను, చిలీ, పెరూ, మెక్సికో, సెంట్రల్ అమెరికాలోని అన్ని దేశాలు రెండవ దశను, వెనిజులా, నికరాగువా, డొమినికన్ రిపబ్లిక్కు మూడవ దశను చేరుకొన్నాయి. ఇక క్యూబా యింతకు పూర్వమే లక్ష్యం సాధించింది."

ఏప్రిల్ మాసంలోనే పీపుల్స్ డైలీ పత్రిక ఈ దేశాలు అనుసరించవలసిన కార్యవిధానాన్ని వివరిస్తూ ఒక వ్యాసం ప్రచురించింది. భూస్వాములను, ఆహారం పన్ను విధానాలను వ్యతిరేకించవలసిందని కర్షకులకు ఈ పత్రిక సలహా ఇచ్చింది. యెక్కువ కూలికోసం పోరాటం ప్రారంభించుమని కార్మికులను, బహిరంగ ప్రదర్శనల ద్వారా ఎడతెగని ఉద్యమం నిర్వహించుమని ప్రజలను ఉద్బోధించింది.

పిరిపోత్సాహం ఫలితంగా మెక్సికో, బ్రెజిల్, కొలంబియా, వెనిజులా, నికరాగువా, చిలీ, హోండురాస్, పెనామాలలో కర్షకుల ఉద్యమాలు, పెరూలో చెరుకు తోటల పనివారి సమ్మెలు, పనామాలో పండ్ల తోటల పనివారి సమ్మెలు తలయెత్తాయి. ఈ ఉద్యమాలకు సంబంధించిన వార్తలు పీపుల్స్ డైలీ "లాటిన్ అమెరికా పోరాటం" అనే శీర్షికక్రింద ప్రముఖంగా ప్రచురించింది.

అంతకు ముందు 1961 డిసెంబరు 10 వ తేదీనాటి పీపుల్స్ డైలీ పత్రిక గెరిల్లా యుద్ధతంత్రం వివరించే కరపత్రాలను లాటిన్ అమెరికా, ఆసియా, ఆఫ్రికా దేశాలలో విపరీతముగా పంచిపెట్టడం జరిగిందనీ, వాటికి బహుళ ప్రచారం లభించిన మాట నిజమేనని అంగీకరించింది. "చైనీస్ యూత్ డైలీ" పత్రికలోని భౌగోళిక పటం, పీపుల్స్ డైలీ పత్రికలో వచ్చిన వ్యాసం, వార్తలనుబట్టి లాటిన్ అమెరికాపై చైనా దృష్టి పడ్డదని స్పష్టమౌతోంది.

ఇంతే కాకుండా ఈ ప్రాంతాల్లోని కమ్యూనిస్టు పార్టీలను తన వర్గంలోకి లాక్కోడానికి పెకింగ్ తీవ్రకృషి జరిపింది.

పెకింగ్ ఇలాచెయ్యడములోకొన్ని ఉద్దేశాలు ఉన్నాయి. ఈ ప్రాంతాలలో అమెరికాకు అనుకూలముగా ఉన్న పరిభుత్వాలను కూలద్రోసి వాటి స్థానే పెకింగ్‌కు స్నేహంగా అనుకూలముగా ఉండే ప్రభుత్వాలను ఏర్పాటు చెయ్యాం ద్వారా ఈ దేశాలపై అమెరికా ప్రభావం సన్నగిల్లిపోయేలా చెయ్యాలని పెకింగ్ ఆశించింది. కమ్యూనిస్టు కూటమిలో మిత్రులను సంపాదించడానికి లాటిన్ అమెరికా తనకు మంచి అవకాశం కల్పించిందని కూడా పెకింగ్ భావించింది.

రష్యా ప్రభావం నుంచి యూరోప్ కమ్యూనిస్టు పార్టీలను తప్పించడంలో ఉండే కష్టనిష్ఠురాలనుగుర్తించి పెకింగ్ తన సిద్ధాంతాల విషయములో మొద్దతు సంపాదించే నిమిత్తం దృష్టి లాటిన్ అమెరికాపైకి మళ్ళించింది. ఈప్రాంతాలలో ఇంకా ఇప్పటికీ సైనిక శక్తి అధికారం సంపాదించడం, అధికారం నిలబెట్టుకోవడం సాధ్యమని పెకింగ్ విశ్వాసం. అంతేకాకుండా ఆర్జెంటైనా, వెనిజులా, ఈక్వెడార్, పెరూలవంటి దేశాలలో ఎన్నికలలో రాజకీయంగా దెబ్బతిన్న కమ్యూనిస్టు పార్టీలకు అధికారంలోకి రావడానికి పార్లమెంటరీ విధానాలపట్ల అభిమానం తగ్గడం ఈ విషయంలో కొన్ని దురభిప్రాయాలు కలగడం, క్యూబాలో వచ్చిన విప్లవం పట్ల ఆకర్షణ ఏర్పడడం జరిగింది. ఈ విప్లవానికి ఉత్తేజం మావో ప్రబోధాల నుంచే లభించింది.

కాని ఇతపరకు లాటిన్ అమెరికా దేశాలలో ఒక్క ప్రభుత్వం - ఒక్క క్యూబా ప్రభుత్వం మాత్రమే చైనాను లాంఛనప్రాయంగా గుర్తించింది.

ఈదేశాలలో చైనా వాణిజ్య సంబంధాలు విస్తారంగా లేకపోయినప్పటికీ "పెకింగ్ కృషి" కొనసాగడానికిఆటేమీ ఆటంకం కాలేదు. వాణిజ్య ప్రతినిధి వర్గాల మార్పిడి నిరంతర ప్రచారాల మూలముగా పెకింగ్ తనకార్యక్రమం నిర్వహించడానికి ప్రయత్నిస్తూ వచ్చింది.

లాటిన్ అమెరికాలో తమ లేఖిక రకం పారిశ్రామిక ఉత్పత్తులకు: భారీ యంత్రసామగ్రులకు మంచిమార్కెట్టు లభిస్తుందనీ, మరొకవైపు చైనాకు అత్యవసరమైన సరుకులు ముఖ్యంగా చమురు లాటిన్ అమెరికానుంచి కొల్లగొట్టుకొని పోవచ్చుననీ పెకింగ్ అశించింది. కాని చైనా ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినిపోవడంచేత వాణిజ్య సంబంధాలు పెంపొందడానికి ఆటంకం కలిగింది. ఫలితంగా లాటిన్ అమెరికా దేశాలతో చైనా వాణిజ్య సంబంధాలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉండిపోయాయి. ఇప్పటికీ ఒక్క క్యూబా మాత్రమే చైనాతో వాణిజ్యం నిమిత్తం ఏర్పాట్లు చేసుకొన్నది. ఒక్క చిలీలో మాత్రమే చైనా వాణిజ్య సంఘం ఏర్పాటు చేయబడింది.

ఈలోటు భర్తీచెయ్యడానికి పెకింగ్ ఇటు స్వదేశలోనూ లాటిన్ అమెరికా దేశాలన్నిటా కొన్నిసంఘాలను ఏర్పాటు చేసింది. చైనాలో దక్షిణ అమెరికా వ్యవహారాల సంస్థ, చైనా లాటిన్ అమెరికా దేశాల స్నేహ సాధన సంఘం ఏర్పడ్డాయి. చైనా వారి ప్రచార సాహిత్యం వెనజల్లడానికిగాను ఈ సంఘాలు కిటావానా (క్యూబా) మెక్సికో నగరం (మెక్సికో) బ్యూనోస్ ఎయిర్స్ (ఆర్జెంటైనా) సాంటియాగో (చిలీ) లో పెజ్ (పెరూ) లిమా (కొలంబియా) మోంటేవిడియో (ఉరుగ్వే) కరాకాస్ (వెనెజులా) వంటి నగరాల్లో శాఖలు ఏర్పాటయ్యాయి.

ఆదేశాలలో రాజకీయ రంగంలో మంచి పలుకుబడిగల ప్రముఖులకు ఇంగా ఇతరులకు చైనా సందర్శించవలసిందిగా ఆహ్వానాలు వెళ్ళాయి. చైనాసందర్శించడానికివారికి ప్రోత్సాహం కల్పించారు. చైనా - ఆర్థిక సాంఘిక పురోభివృద్ధికి నిదర్శనాలు చూపడానికి ఆత్రపడుతూ చైనాపాలకులు వారిని ముందుగా ఎంచుకొన్న కొన్ని ప్రదేశాలకు తీసుకొని వెళ్ళి చూపించారు. చైనా నాయకులు వారితో జరిపిన సమావేశాలలో సామ్రాజ్య వ్యతిరేక ఉద్యమాలు, ఆశయాల పట్ల సానుభూతి ఒలకపోశారు, లాటిన్ అమెరికా దేశాల నుంచి 1958 లో ఇటువంటివి 37 ప్రతినిధి వర్గాలు చైనాకు వచ్చాయి. 1960 లో ఇలావచ్చిన ప్రతినిధివర్గాల సంఖ్య 168 కి పెరిగింది.

లాటిన్ అమెరికా దేశాలకు చైనా స్వయంగా తన ప్రతినిధి వర్గాలను కూడా పంపింది. ఈ రంగంలో చైనా కార్యకర్తలు 1956 లో ప్రారంభమైంది. చైనా - లాటిన్ అమెరికా దేశాల స్నేహ సాధన సంస్థ అధిపతి చుటునాన్ నాయకత్వం క్రింద ఒక సాంస్కృతిక ప్రతినిధివర్గం ఒకటి. 1956 లో లాటిన్ అమెరికాకు వెళ్ళింది. ఇదికాక చైనా శాస్త్రజ్ఞుల ప్రతినిధివర్గం బ్రెజిల్, మెక్సికోలను సందర్శించి వెళ్ళింది. వీటి ఫలితంగా చిలీ - చైనా సాంస్కృతిక సంస్థ, మెక్సికో - చైనా స్నేహసాధకసంస్థలు ఏర్పాటైనాయి. చైనానుంచి వెళ్ళిన ఒక బృందం చిలీ, ఉరుగ్వే, బ్రెజిల్, అర్జెంటైనాలలో వ్యాయామ ప్రదర్శనలు ఇచ్చింది. ఇటువంటి ప్రతినిధుల వర్గాల సంఖ్య 1960 లో 20 కి పెరిగింది. 1962 లో చైనా పత్రికా రచయితల ప్రతినిధి బృందాలు అనేక లాటిన్ అమెరికా దేశాలలో పర్యటించాయి.

ఇలా ప్రతినిధి వర్గాలను పరస్పరం పంపుకొనే ఈ తతంగంతో పాటు పెకింగ్ ఈ దేశాలలో పెద్దయెత్తున ప్రచారం ప్రారంభించింది. 1957లో పెకింగ్ రేడియో స్పానిష్ భాషలో వారానికి యేడు గంటలు మాత్రమే ప్రసారాలు చేసేది. అటువంటిది 1961 లో వారానికి 28 గంటలు స్పానిష్ భాషలో ప్రసారాలు చెయ్యడంప్రారంభించింది. ఇదికాక 1960లో పెకింగ్ రేడియో పోర్చుగీసు భాషలో వారానికి 10-30 గంటలుప్రసారాలు చెయ్యడం మొదలుపెట్టింది. ఇవన్నీ లాటిన్ అమెరికాదేశాల కొరకు ఉద్దేశించి చేసిన ప్రచారం.

నవచైనా వార్తాసంస్థహవానాలో (క్యూబా) గత మూడు సంవత్సరాలుగా ఒక కార్యాలయం నిర్వహిస్తున్నది. ఆర్జెంటైనా, బ్రెజిల్, చిలీల్లో కూడా ఈ సంస్థ తన కార్యాలయాలను యేర్పాటు చేస్తున్నది. "చైనా పిక్టోరియల్" "చైనా రీకన్ స్ట్రక్ట్స్" వంటి ప్రచార సచిత్ర పత్రికలు స్పానిష్ ఇతర భాషలలో ప్రచురించబడినాయి. పెకింగ్ రెవ్యూ పత్రికను స్పానిష్ భాషలోకి తెలుపరించడానికి ప్రయత్నం జరుగుతోంది.

వీటిఅన్నింటి మూలముగా పెకింగ్ మిత్రులను సంపాదించుకోగలిగిందా? విప్లవాత్మక సాయుధ పోరాటం విషయంలో చైనాపద్ధతినిగురించి పెకింగ్ నిర్విరామంగా ప్రచారం సాగించడం మూలముగానూ, అటువంటి పోరాటాలన్నింటి విషయములోనూ పెకింగ్ మద్దతు ఇస్తూరావడంమూలంగానూ కొన్ని లాటిన్ అమెరికన్ కమ్యూనిస్టు పార్టీలు ప్రభావిత మయ్యాయి. అందువల్లనే 1960లో మాస్కోలో జరిగిన 81 కమ్యూనిస్టు పార్టీల సమావేశంలో అర్జెంటైనా, చిలీ, కొలంబియా, ఉరుగ్వే, వెనిజులా దేశాల ప్రతినిధివర్గాలు చైనా పక్షం చేరాయని వినికిడి కాని 1961 నుంచి ఈ "చైనా ప్రభావం" సన్నగిల్లడంఖాయ్ర భమైంది 1961-62లో లాటిన్ అమెరికా కమ్యూనిస్టు పార్టీ నాయకులు చైనాసందర్శించడం తగ్గిపోయింది. చైనాకు అనుకూల ప్రకటనలు క్రమంగా విన్పించడము ఆగిపోయింది.

సంస్కృతి, ప్రచారం పేరిట చైనా తలపెట్టిన విధ్వంసం కూడా బయట పడ్డది. గతసంవత్సరం సోవోపాలో (బ్రెజిల్) లో పోలీసులు చైనా-బ్రెజిల్ సాంస్కృతిక సంఘం ప్రధాన కార్యాలయంపై దాడిజరిపి పెకింగ్‌లో ముద్రించిన విప్లవసాహిత్యం బండకొద్దీ పట్టుకొన్నారు. వీటిలో రెండు పదార్థాలు (దేశిబాంబులు మొదలయినవి ఉపయోగించే పద్ధతులను వివరించే పత్రికలు కూడా ఉన్నాయి.

మెక్సికో, అర్జెంటైనాలో కూడా చైనాడబ్బుతో నిర్వహింపబడుతున్న ఇటువంటి సంఘాల కార్యకలాపాలను అణచివేయవలసి వచ్చింది.

ప్రపంచంలో పలు దేశాలను తన వలలో వేసుకోవడానికి పెకింగ్ వేసిన ఎత్తులను లాటిన్ అమెరికా దేశాల వారు పసిగట్టారు. తమ "కొత్త మిత్రుడి" నమ్మించి మోసగించే తత్వాన్ని వారు పూర్తిగా తెలుసుకొని ఇప్పుడు జాగ్రత్త పడుతున్నారు.

"రాజహంస"

"తెలుగు భాష, సాహిత్యం"

శ్రీ దివాకర్ల వేంకటావధానిచే ఆరు ఉపన్యాసాలు

హైదరాబాదు, మే 31

ఉస్మానియా విశ్వవిద్యాలయము లోని రీడర్ డా॥ దివాకర్ల వెంకటావధాని జూన్ ఒకటవ తేదీ నుండి ఆరవ తేదీ వరకు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ప్రతి రోజు సాయంత్రం ఆరు గంటలకు "తెలుగు భాష చరిత్ర, సాహిత్యము" అను అంశంపై ఆరు ఉపన్యాసాలు ఇస్తారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూపు 2 సెకండ్-ఏ సర్వీసుకు హాజరవుతున్న అభ్యర్థుల కోసం ఈ ఉపన్యాసాలు ఏర్పాటు చేయబడినవి. తదితర విద్యార్థులు కూడా ఈ ఉపన్యాసాలకు హాజరు కావచ్చని ఉస్మానియా పట్టభద్రుల సంఘం తెలుపుతున్నది.

శ్రీ కోట పున్నయ్య రాజీనామాకు ఆదేశం

ఎ. ఐ. సి. సి. నుండి పి.సి.సి. కి ఉత్తర్వు

హైదరాబాదు, మే 31

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి ఇటీవల కార్యదర్శిగా నియమింపబడిన శ్రీ కోట పున్నయ్య (ఎం. పి.)చే రాజీనామా చేయించాలని ఎ. ఐ. సి. సి. ఆదేశం పంపినట్లు తెలుస్తున్నది.

ఎ. ఐ. సి. లు ప్రదేశ్ కాంగ్రెసులో పదవులు నిర్వహించరాదని ఎ. ఐ. సి. సి. ఇది వరలో సర్క్యులరు పంపిన ది. ఇదే సర్క్యులరు ఆధారముగా యు. పి. ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శు లిరువురూ రాజీనామా చేయవలసి వచ్చింది.

కల్తీ సరుకులు అమ్మినందుకు జరిమానాలు

హైదరాబాద్, మే 31

కల్తీ సరుకులు అమ్మిన నేరంపై ఈ క్రింది వ్యాపారస్థులకు సికింద్రాబాద్ నగర ఐదవ మెట్రిస్ట్రేట్ పి. రామకృష్ణ శిక్ష విధించారు.

16.వ శాతం సిరుకలిపి కల్తి ఆవుపాలు అమ్మినందుకు సికింద్రాబాదులోని కుమ్మరిగూడాలోని మరిష్‌కు వంద రూపాయల జరిమానా విధించారు.

25 శాతం ఇతర నూనెలు కలిపి కల్తి వేరుసెనగ నూనె అమ్మిన దుకు సికింద్రాబాద్‌లోని డి. రాజమల్లయ్య అనే అతనికి 150 రూపాయలు జరిమానా విధించారు.

28 శాతం నీళ్ళు కలిపి గేదెపాలు కల్తీ చేసినందుకు సికింద్రాబాద్‌లోని జి. కాలయ్య అను అతనికి 75 రూపాయలు జరిమానా విధించారు.

స్థానికవార్తలు

తంతితపాలా ఉద్యోగుల సంఘం

1968-64 సంవత్సరానికి ఆలిండియా (పి.అండ్.టి) అడ్మిని స్ట్రేటివ్ ఆఫీస్ ఎంప్లాయీస్ హైదరాబాదు సంఘానికి ఈక్రిందివారు ఆయా పదవులకు ఎన్నికయినారు.

శ్రీయుతులు వి.వి. రాయ్ అధ్యక్షుడు, రమోత్తమ్‌రావు ఉపాధ్యక్షుడు, వి.యస్. శర్మ సర్కిల్ కార్యదర్శి, బి. వసంతరావు అసిస్టెంటు సర్కిల్ కార్యదర్శి, బి. గోవిందర్కో కోశాధికారి, సరవారిసహాయకోశాధికారి.

కార్యవర్గసభ్యులు: శ్రీయుతులు జాబయ్య, టి. జనార్దనరావు, టి. యస్. ప్రసాద్, ఎస్.వి.బి. చారి. వాగుల భద్రనాథ్, జి. కిష్టాద్రి.

పోస్టల్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

ఆలిండియా పోస్టల్ ఉద్యోగుల సంఘం, 4 వ క్లాస్ హైదరాబాదు జి.పి.ఒ బ్రాంచ్‌కు 1968-64 సంవత్సరానికి ఈక్రిందివారు ఆయా పదవులకు ఎన్నికయినారు. శ్రీయుతులు ఎస్. సత్యనారాయణరెడ్డి అధ్యక్షుడు, కె. ఆదినారాయణ ఉపాధ్యక్షులు, డి. శంకరయ్య కార్యదర్శి, కె. రాజేందర్ సహాయ కార్యదర్శి, ఆర్. అంజయ్య సహాయ కార్యదర్శి, డి. అంజయ్య, యస్. జ్ఞానప్రకాశ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు; కాట్‌కూరి కోశాధికారి; జి. పాండురంగం సహాయకోశాధికారి; ఎ. పెంటయ్య ఆడిటరు.

కార్యవర్గసభ్యులు; శ్రీయుతులు మైసయ్య, సి. నరసింహ, మహమ్మద్ ఉస్మాన్, పై.డి. జోషి, టి. సరహరి, అ. ధోనీ, ఇ. మల్లయ్య, యాదవ, నందకిశోరు, మహమ్మద్ ఖాజా.

138 మంది మోటారిస్టుల మృతి

న్యూయార్క్, మే 31

ఇక్కడ మెమోరియల్ డే సందర్భంగా 138 మంది అమెరికా మోటారిస్టులు మరణించారు. మృతుల సంఖ్య పెరగ వచ్చునని వార్తలు అందుతున్నాయి.

మోటు ప్రమాదాలలో 9 మంది మరణించారు. 21 మంది మునిగిపోయారు.

జహీరాబాదు మున్సిపాల్టీ అప్‌గ్రేడింగ్

జహీరాబాదు, మే 31

జహీరాబాదు టౌన్ మున్సిపాల్టీని జూన్ 1 నుండి నగర మున్సిపాల్టీగా అప్‌గ్రేడ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయించింది. బుధవారము జరిగిన టౌన్ మున్సిపాల్టీ సమావేశములో ఈ నిర్ణయం ప్రకటింపబడింది.

శ్రీ పెరుగు శేషారెడ్డి మృతి

కర్నూలు, మే 31

కర్నూలు భూస్వామి, ప్రముఖదానశీలి అయిన శ్రీ పెరుగు శేషారెడ్డి మే 28న కర్నూలు జనరల్ ఆసుపత్రిలో చనిపోయారు. ఆయన హైదరాబాదు సరోజినీదేవి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా॥ పి. శివారెడ్డి అన్నగారు.

శ్రీ శేషారెడ్డికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె కలరు.

ఆదిలాబాద్ జిల్లాలోని 20 చోట్ల డాక్టర్ల కొరత

[మా. వి.]

ఆదిలాబాద్, మే 31

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడ్డ జిల్లాలలో మొదటి స్థానానికి చెందిన ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని తాలూకాలు మరీ వెనుకబడ్డవున్నాయి ముఖ్యంగా ఈజిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో (చెన్నూరు, సిర్పూరు, లక్షెట్టిపేట్, ఆదిలాబాదు, పెద్దపల్లి క్వార్టర్స్, మంచిర్యాల, ఖానాపూరు మరి కొన్ని ప్రయిమరీ హెల్త్ సెంటర్లు మున్నగు ఆసుపత్రులు దాదాపు ఇరువది ఓ డాక్టర్లు కొన్ని నెలల తరబడి నుండి లేరని తెలుస్తున్నది. ఈఆసుపత్రులకు రోగులు ఎందరో వచ్చి డాక్టర్లు లేని కారణంగా దూర ప్రయాణానికి గురియై ఎంతో వ్యయ ప్రయాసలను ఎదుర్కోవలసివస్తున్నది కూడా. ఇటువంటి వెనక బడ్డ జిల్లాల్లో ఇన్ని చోట్ల డాక్టర్లు లేకపోవుట మునుపుఎన్నడూ జరగలేదని అంటున్నారు.

ఖానాపూర్ దిలావరుపూరులలో అగ్ని ప్రమాదాలు

మే నెల 26వ తేదీ ఆదివారము నాడు ఖానాపూరు నివాసి శ్రీ ప్యాలాల నర్సయ్య అను వ్యక్తిని భవనము ఆ రోజు రాత్రి అగ్నికి ఆహుతియై దాదాపు ఆరు వేల రూపాయల ఆస్తి నష్టము జరిగింది. ఈ సమయములో స్థానిక మునిసిపాలిటీ చైర్మన్, శ్రీ జబ్బార్ ఖాన్, స్థానిక తహసీలుదారు, శ్రీ గోవిందరావు ఫారెస్టురేంజ్ ఆఫీసరు, శ్రీ ధనంజయ రెడ్డి తీవ్రకృషి వల్ల ఇతర గృహములకు అగ్ని వ్యాపించకుండ మంటలు చల్లార్చబడినవి. మసాయిపేటలో గత శుక్రవారం నాడు ఎనిమిది పూరిగుడిసెలు కాలి 15 వందల వరకు ఆస్తి నష్టమైనది. దిలావరుపూరులో వసుపుల కొట్టములు కాలి దాదాపు రు. 500ల విలువగల ఎద్దు కాలి చనిపోయినది.

ఆదిలాబాదు జిల్లాలో చుంగీ పన్ను వసూలు

ఆదిలాబాద్ జిల్లాలోని బోర్డ్ టౌన్ మున్సిపాలిటీ, నిర్మల్ సిటీ మున్సిపాలిటీ, ఆదిలాబాద్ సిటీ మున్సిపాలిటీ. మంచిర్యాల సిటీ మున్సిపాలిటీలలో చుంగీ పేర్కు గత నెల నుండి వసూలు చేయుచున్నారు. ఇతర తాలూకాలలోని టౌన్ మున్సిపాలిటీలు కూడా వసూలు చేయుటకు ఆలోచించుచున్నవి. ఖానాపూరు టౌన్ మున్సిపాలిటీ వారు ఖానాపూరు స్థానికంలో గత సంవత్సరం నుండి పిఠి దీపాలు లేని లోటును తొలగించి జూన్ 1వ తేదీ నుండి పిఠి దీపాలు ప్రారంభిస్తున్నారు.

సమాజవాది యువజన సభ

హైదరాబాదు, మే 31

జంటనగరాలలోను సమాజవాది యువజనసంఘంలో సభ్యత్వపు సంఖ్యను పెంచడానికిగాను జూన్ 7 వ తేదీ నుండి 14వ తేదీవరకు "వార్షికసభ్యత్వపు వారం" నిర్వహించబడనున్నదని సమాజవాది యువజన సభ కన్వీనర్ తెలుపుతున్నారు.

ఒరిస్సాలో మశూచికి 113 మంది బలి

భువనేశ్వర్, మే 31

ఒరిస్సాలో గత నెలలో మశూచి వ్యాధికి గురియై 113 మంది మరణించారని ప్రభుత్వం జారీ చేసిన ప్రకటన వల్ల తెలుస్తున్నది.

ఇదే కాలంలో ఈరాష్ట్రంలో కలరా వ్యాధి వల్ల 51 మంది మరణించారు.

6వ సంయుక్త వారం

అనుపమ ఫిలిమ్స్:

ఈడూజోడూ

(తెలుగు)

తా: ఉగ్గయ్య, జమున, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం, హేమలత, మణిమాల.

కమల్ - హైదరాబాద్
రాజేశ్వర్ - సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

3 వ వారం:

శ్రీ రామా వరంగల్ — శ్రీ ప్రభాత్ నిజామాబాద్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్

16 వ సంయుక్త వారం

పుష్ప పిక్చర్స్ వారి:

తాజ్ మహల్ (ఈస్టుమన్ కలర్)

తా॥ వీనారాయ్, ప్రదీప్‌కుమార్, రెహమాన్, వీణ, జలీల్, హెలెన్, మినోముంతాజ్.

ప్రభాత్ - హైదరాబాద్ — అలంకార్ - సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30.

మరియు స్టేట్ — బొరంగాబాద్ — విజయ రిలీజ్.

8 వ మహత్తర సంయుక్త వారము!

వాల్టా ప్రొడక్షన్స్:

పరువు ప్రతిష్ఠ

తా॥ ఎన్. టి. రామారావు, అంజలి, గుమ్మడి, కన్నాంబ.

కథ స్క్రీన్‌ప్లే డైరెక్షన్: మూనాపురం అప్పారావు. సంగీత: వెంట్యాల సంగీతేశ్వరరావు.

సాగర్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు లక్ష్మి- వరంగల్ — ప్రభాత్- ఖమ్మంమెట్టు

—వాణీ రిలీజ్.

3 వ వారము

జమున నటనాపైపుణ్యాన్ని చూసి ఆనందించండి.

ఎ. జి. ఫిలిమ్స్:

ఏకరాజ్

తా: జమున, కిషోర్‌కుమార్, పాణ్, ఆగా, మదన్‌పురి, టున్‌టున్, లలితాపవార్.

దర్శకత్వం: శక్తిసామంత్. సంగీతం: చిత్రగుప్త.

ప్యాలెస్- హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

—ధనలక్ష్మి పిక్చర్స్ విడుదల.

వాణిజ్య వ్యవహారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు ఫోన్ నెం. 41412 (42262)

హైదరాబాద్, మే 31

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు	
పాలకులు బియ్యం	53-00 55-50
గుజ్జులు	56-00 58-00
నెం 19 సి బర్లు	51-00 53-00
దొడ్డు బియ్యం	48-00 51-00
బసంగి	49-00 52-00
నానకరాలు	52-00 58-00
లంగారు వీగెలు	64-00 66-00
గొల్లెలు బియ్యం	44-00 48-00
24 నెంబర్లు	62-00 68-00
ఎస్. కె. కె. బియ్యం	62-00 67-00
కొత్తసాంబర్లు	62-00 70-00
సాత సాంబర్లు	66-00 77-00
కుసుమ బియ్యం	59-00 60-00
పచ్చజొన్నలు	35-00
చెట్టుజొన్నలు	29-00 35-00
తెల్లజొన్నలు	44-00 48-00
పసుపు	145-00 147-00
కందులు పెద్దవి	59-00 67-00
కందులు చిన్నవి	54-00 61-00
మినుములు	70-00 76-00
సెనగలు	46-75 46-55
పెసలు	44-00 48-00
ఉలవలు	31-00 31-50
వెల్లం	85-00 95-00
మిరపకాయలు	190-00 280-00
చింతపండు	45-00 70-00
పుల్లిగడ్డ	12-00 16-00
యెల్లిగడ్డ	75-00 85-00
తెల్లనువ్వులు	95-00 110-00
ఆముదాలు	55-00 56-00
ధనియాలు	70-00 75-00
కుసుమలు	48-00 50-00
జులాతిపల్కు పెద్దది	109-00 111-00
జులాతిపల్కు సంకిడి	79-00 83-00
బన్సిగోధుమలు	60-00 70-00
శర్బతిగోధుమలు	52-00 58-00
దిబిపప్పు పెద్దది	85-00 87-00
దిబిపప్పు చిన్నది	77-00 79-00
సెనగపప్పు	55-00 56-00
మినుపపప్పు	100-00 102-00
పెసరపప్పు	66-00 69-00
పల్కునూనె 10కిలో	18-00 18-00

10 వ వారం
బసంత్-నటరాజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
తోడికోడళ్ళు
ఎన్నెంతలరాబుట్టుకొస్తుంటాయో
త్రిష్ రోజూ నె అలుపు... 2 గం. ఉదయం 9.45కు.
BS

నేటి రాత్రి నేటి రాత్రి
నటరాజ ప్రొడక్షన్: ఫస్టులవ్
(వయోజనులకు మాత్రమే)
తా: కుమారి నాజ్, మహమూద్, రాజ్ మెహర, అమర్, ప్రీతిబాల.
నిర్మాత, దర్శకుడు: పేద్ మదన్, సంగీతం: దత్తారామ్.
రాయల్ హైదరాబాద్ శని, ఆది, సోమ 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30.
మనోహర్ సికింద్రాబాద్ శని, ఆది, సోమ 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
—శ్రీ సిసి కార్పొరేషన్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
వి. శాంతారాం, ఈస్టుమన్ కలర్ చిత్రాన్ని పత్రికలు ప్రేక్షకులు అద్భుతంగా పొగడుతున్నారు.
సెహరా
SEHRA
(EASTMAN COLOUR)
తా. సంధ్య, ప్రశాంత్ (క్రొత్త నటుడు), లలితాపావర్, ఉల్లాస్, ముంతాజ్, మన్ మోహన్ కృష్ణ.
జమ్‌ఖండ్ మహల్ (పూర్తి ఏర్‌కండిషన్డు), హైదరాబాద్. & అంజలి (డిలక్స్ థియేటర్), సికింద్రాబాద్.
నేడు, రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.
శని, ఆది, సోమ 4 ఆటలు: ఉ॥ 10-30, 3-15, 6-30, 9-30.
ముందుగా మీ సీట్లను బుక్ చేసుకోండి.
—అలంకార్ చిత్రా (డిస్ట్రిబ్యూటర్స్) లిమిటెడ్ విడుదల.

Edited Printed and published by N. Nrohim Reddy M. A. for the Golkonda publication Ltd at Golkonda printing press Hyderabad (A. P.)

చెట్లకు కూడా జబ్బు చేస్తుంది

మనుషుల్లాగనే చెట్లకు కూడా జబ్బుచేస్తుంది. అవి బాధపడతాయి. కానయితే, మనిషిలాగ అవి తమ బాధను చెప్పుకోలేవు, చెట్లకు వచ్చే జబ్బులు ఏ విధమైనవో నిర్ణయించి చెప్పే ఒక కొత్త సాధనాన్ని సోవియటు యూనియన్ విజ్ఞాన అకాడమీ యూరల్ బ్రాంచిలో పనిచేసే యూరి కాషిరో అనే ఆయన కనిపెట్టాడు.

ఇంతవరకు చెట్ల ఆరోగ్య అనారోగ్యాలను పైనుంచి దాని లక్షణాలను చూడడం ద్వారానే తెల్సుకుంటున్నారు. కాని పైకి కనబడే లక్షణాలను బట్టి మాత్రమే రోగనిర్ణయము చేయడం కష్టం. ఎందుచేతనంటే ఒక్కొక్కప్పుడు నుస్తీగావున్న చెట్టుకు పైకి కనబడే వాలకం వేరుగా వుండవచ్చు. రకరకాల వ్యాధులకు పైలక్షణాలు ఒకటిగానే కనబడవచ్చు.

చెట్టుకు రోగనిర్ణయం చేయడములో కేవలం పై లక్షణాలనుబట్టి మాత్రమే గాకుండా మరోపద్ధతిని కూడా వృక్షశాస్త్రజ్ఞులు ఉపయోగిస్తున్నారు. అదేమంటే జబ్బుగా వున్న చెట్టు బెరడు ముక్కకోసి తీసికెళ్ళి లేబరేటరీలో పరీక్షిస్తారు. ఇదికూడా సరియైన ఫలితాలనిస్తుందని చెప్పడానికి వీలులేదు. ఎందుచేతనంటే చెట్టుపై పెచ్చుకోసినప్పటినుంచీ ఎండిపోవడం ఆరంభిస్తుంది. చెట్టులో భాగంగా వున్నప్పుడుండే లక్షణాలన్నీ కోసిన తరువాత దానిపై పెచ్చులో వుండకపోవచ్చు. అందుచేత చెట్టును చెట్టు ఫలముగానే పరీక్షించి రోగనిర్ణయము చేయడం ఉత్తమమైన మార్గం అవుతుంది.

కాషిరో కనిపెట్టిన సాధనం పైన చెప్పిన లోపాలేవీ లేకుండా, త్వరితంగా సరియైన రోగనిర్ణయం చేయడానికి ఉపకరిస్తుంది. అది ఒక చిన్న ఎలక్ట్రికు మీటరులాగ వుంటుంది. దాని బరువు మూడుకిలోగ్రాములు. సాధారణ బ్యాటరీతో పనిచేస్తుంది. రెండు బ్యాటరీసెల్లులతో అది రెండు నెలల వరకూ పనిచెయ్యగలదు. వ్యాధిగ్రస్తుడయిన మనిషివద్దకు డాక్టరు తన సాధనాలను తీసుకొనివెళ్ళినట్లే నుస్తీగా వున్న చెట్లవద్దకు ఈ సాధనాన్ని తేలికగా తీసుకొనిపోవచ్చు.

మనంవాడే ఎలక్ట్రికు ప్లగ్‌లాగానే దానికి ఒక ఫోర్కు (ముళ్ళ గరిటె) లాంటిది వుంటుంది. అది తీగతో యంత్రానికి అమర్చబడివుంటుంది, దాన్ని చెట్టుకు గుచ్చుతారు. అలా గుచ్చిన మూడునిమిషాలలో ఆ చెట్టుకున్న వ్యాధివివరాలు ఆ సాధనం తెలుపుతుంది.

అందులోవున్న సూత్రం ఏమంటే చెట్టు ఆరోగ్యం వున్నట్లయితే విద్యుచ్ఛక్తికి దాని ప్రతిఘటన తక్కువగా వుంటుంది, రోగగ్రస్తమైతే ఆ ప్రతిఘటన ఎక్కువగా ఉంటుంది. జబ్బుగా వున్న చెట్టులోని రసాయనాలు కొన్ని హరించి చెట్టు ఎండిపోవూవుంటుంది. దీనివల్ల విద్యుత్‌శక్తికి ప్రతిఘటన ఎక్కువగా వుంటుంది. దానిని బట్టి చెట్టుకు రోగ నిర్ణయం చేస్తారు. ఒక్కొక్కరకమైన వ్యాధికి ఈవిద్యుత్ ప్రతిఘటన ఒక్కొక్క రకముగా వుంటుంది.

పుట్టకురుపుకు కొత్త మందు

పెట్రోలియంను శుద్ధి చేసేటప్పుడు పనికిరాకుండా మిగిలిపోయే పదార్థం నుంచి కొన్ని రకాల పుట్టకురుపుకు (కేన్సరుకు) మందును సోవియట్ శాస్త్రజ్ఞులు కనిపెట్టారు.

పెట్రోలియంను పరిశుద్ధి చేసేటప్పుడు మిగిలిపోయే పదార్థంనుంచి సోడియం, నపెంటాక్ ఆసిడ్‌లతో కూడిన ఒక మిశ్రమ లవణాన్ని సోవియట్ క్యూబాలోని శాస్త్రజ్ఞులు వేరుచేయగల్గారు. ఆ మిశ్రమ లవణంతో పెరుగుదలకు మందు తయారు చేయవచ్చుననీ, అది కొన్ని రకాల పుట్టకురుపును నిరోధిస్తుందని, అజర్‌బైజాన్ శాస్త్రజ్ఞుడు ఇబ్రైల్ గుసెనోవ్ తెలుసుకున్నాడు.

దాన్ని మొట్టమొదట మొక్కలకు ఎరువుగా ఉపయోగించారు. అది మిగతా ఎరువులకంటె బాగా పని చేస్తోందని తెలుసుకున్నారు. పరిశోధనవల్ల దానిలో జీవపదార్థాన్ని పెరిగేటట్లుచేసే కణాలు వున్నాయని తేలింది. అది భూమిలోని నత్రజని క్రియలను ఎక్కువగా పెంపొందిస్తుంది. దీనివల్ల మొక్కలు బాగా పెరిగి మంచి పంట నిస్తున్నాయి.

తరువాత దానిని జంతువుల పై ప్రయోగించి చూశారు. వాటిలోకూడ అది జీవ కణాలను బాగా పెంచుతుందని తేలింది. కాని దాని వాడకంవల్ల కలిగే పెరుగుదల దుర్మాంసాల (ట్యూమరు) పెరుగుదలమ్మపోలివుండటంతో శాస్త్రజ్ఞులకు ఆందోళన కలిగించింది. తరువాత, దానికి పుట్టకురుపు లక్షణాలున్నాయని కూడా కొందరు శాస్త్రజ్ఞులు భయపడ్డారు.

1961 లో బాకూలోని రేడియోలజీ ఇన్‌స్టిట్యూటులో దీనిని, కుందేళ్ళలో పుట్టకురుపు సంబంధమైన దుర్మాంసాలపై ఉపయోగించి చూశారు. ఒక నెల రోజులలో ఆ దుర్మాంసం పెరగకుండా ఆగి, ఆ తరువాత తగ్గిపోవడం ప్రారంభించింది. కొన్నిటిలో అది పూర్తిగా తగ్గిపోయింది కూడా.

ఈ మందు ఇస్తున్న కుందేళ్ళ రక్తాన్ని తీసి పరీక్షించగా, అందులోని తెల్ల కణాలు ఎక్కువ అయినట్లు కనబడింది.

తెల్ల ఎలుకలపై ఈ మందుతో ఇరిపిన ప్రయోగాలు కూడా అవే ఫలితాలనిచ్చాయి.

అయితే ఈ మందును ఇంకా మనుష్యులపై ప్రయోగించి చూడలేదు. అలా చేయడానికి ముందు ఇంకా ఎన్నో పరీక్షలు చేయవలసి వుంది. పరిశోధనలు జరపవలసి వుంది. మొత్తంమీద కొద్ది రోజుల్లోనే అది కొన్ని రకాల పుట్టకురుపులకు కొత్త మందుగా అవతరిస్తుందనడంలో సందేహంలేదు.

(మొదటి పేజీ తరువాయి)

కర్ణజ్జలినదిలో వెయ్యిమందివరకైనా నావికులు చనిపోయిఉంటారని కొందరంటున్నారు. ఆ నదిలో చాలా శవాలు దొరికాయి. మే 29 న యీ పరిస్థితి తెలియక చిటకాంగ్ విమానాశ్రయంలో దిగిన ఒక బర్మా విమానానికి అక్కడి కంట్రోల్ టవర్ కనబడలేదు. అది తుఫానుకు ఎగిరిపోయింది. విమానాశ్రయమంతా నీటమునిగిపోయి ఉన్నదట. రన్‌వేఅంతా బురదతోటి చచ్చిపోయి కొట్టుకువచ్చిన కుక్కలు, ఇతర పశువులతోను నిండి ఉన్నదని ఆ విమానం పైలెట్ చెప్పాడు

ఫెనీలోకూడా ఘోరనష్టం జరిగిందనీ పైర్లకువాటిల్లిన నష్టంఅంచనాకు అందలేదనీ అనుకుంటున్నారు.

త్రిపురాలో తుఫాను తాకిడికి ఆర్గురి మృతి

ఇద్దరికి తీవ్రమైన గాయాలు

అగర్తాలా, మే 31

త్రిపురాలోని సాబ్రూమ్ అమర్‌పూర్ ప్రాంతాలకు గత మంగళవారం తుఫానుతాకిడితగలి ఆరుగురు చనిపోయారు ఇద్దరు తీవ్రంగా గాయపడినారు, ఈ ప్రాంతమందలి నదిపొంగినది, పల్లపు ప్రాంతాలన్నీ జలమయమైనవి. టెలిగ్రాఫ్ టెలిఫోన్ సంబంధాలకు అంతయంతర్గిల్గింది.

ఆర్మూరులో డ్రెయినేజి పథకం అమలుకు తలంపు

భీమాకార్పొరేషన్‌నుండి 65 వేల ఋణానికై అభ్యర్థన

(గోలకొండ పత్రిక విలేఖరి)

ఆర్మూర్, మే 31

ఆర్మూరు మున్సిపాల్టీ లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ నుండి 65 వేల అప్పు ఇప్పించవలసిందని ప్రభుత్వమును కోరినట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ ఎ. గంగారెడ్డి తెలియజేశారు ఒక లక్ష రూపాయలతో పట్టణములో మురికి కాలువల మరమ్మతు చేయుటకు మున్సిపాల్టీ పూనుకొన్నదనీ లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీవారి ద్వారా 65 వేలు లభిస్తే మున్సిపాల్టీ మూల ధనమునుంచి 35 వేలుతీసి ఈ స్కీమును అమలులో పెట్టుటకు ఖర్చు చేయదలచినట్లు ఆయన పేర్కొన్నారు.

గంజు నిర్మాణానికి కృషి

ఈ మధ్య ఆర్మూరు పట్టణ పౌరులు స్థానిక టౌన్‌హాలులో శ్రీ ముక్క అయరాం అధ్యక్షతన సమావేశమై ఆర్మూరులో గంజును స్థాపించుటకు నిశ్చయించారు. గంజు కార్యనిర్వాహక వర్గము ఎన్నుకోబడింది. అధ్యక్షులుగా స్థానిక మున్సిపల్ చైర్మన్ శ్రీ దేవిదాస్‌శర్మ, కార్యదర్శిగా శ్రీ చిట్ల జీవన్‌రాజ్, కోశాధికారిగా శ్రీ చేవుల రాజేశ్వర్ ఎన్నికైనారు. ఈ కార్యవర్గము గంజ్‌కు కావల్సిన భూమిని సేకరించి త్వరలో ఏర్పాటు చేయుటకు తీవ్ర కృషి చేస్తున్నది.

× + ×

ఆర్మూరు మున్సిపాల్టీ సబ్ కమిటీ చైర్మన్ శ్రీ దేవిదాస్‌శర్మ అధ్యక్షతన సమావేశమై ఆర్మూరులోని వీధుల పేర్లను మార్చి క్రొత్త పేర్లను పెట్టవలయునని నిశ్చయించినది.

× × ×

ఆర్మూరులో జూన్ 11 వ తేదీ నుంచి ఆస్ట్రాయి పన్ను అమలులోనికి రాగలదని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ ఎ, గంగారెడ్డి తెలియజేస్తూ ఉన్నారు.

× × ×

అర్మూరు తాలూకాలో బెంగల్ బ్లాకులోని చేగంటి గ్రామమందు జూన్ 5 వ తేదీన ప్రణాళిక మంత్రి డా॥ చెన్నారెడ్డి పంచాయతీ భవనమునకు విద్యుత్తుకు ప్రారంభోత్సవం జరుపుతారు. ఈ సమయములో బ్లాకు స్వర్ణకారులు దాదాపు 5 వందల మంది శ్రీ ఆ. బ్రహ్మయ్య అధ్వర్యములో మంత్రికి మెమోరాండము సమర్పించారు. స్వర్ణకారుల ఇబ్బందులు తెలుపుకొన గలరని వర్తమాన వచ్చినది. ఇదే రోజు సాయంత్రం పెద్దగంటి గ్రామములోకూడ మంత్రి డా॥ చెన్నారెడ్డి విద్యుచ్ఛక్తిని ప్రారంభించగలరు.

విశాఖలో ఉక్కు కర్మాగార స్థాపన

(మొదటి పేజీ తరువాయి)

బొగ్గుకర్మాగారాలను గురించి ఆలోచించి అమెరికా పారిశ్రామిక వేత్తలను కూడా సంప్రదించి ఉక్కుకర్మాగారానికే ప్రాధాన్యత నిస్తే బాగుంటుందని శ్రీ రఘునాథరెడ్డి తన ప్రకటనలో సూచించారు. బొగ్గు రోడు ఉక్కుకర్మాగారానికి ప్రయత్నాలు సాగిస్తూనే విశాఖపట్నం వద్ద దుక్కి ఇనుము కర్మాగారానికి కాకుండా ఉక్కుకర్మాగారానికే యిప్పటినుండి ఆలోచించడం మంచిదికదా అని కూడా శ్రీ రఘునాథరెడ్డి అన్నారు. తక్షణమే ఒకఉక్కుకర్మాగారంఅభివృద్ధి యితే అది దేశ పారిశ్రామికీకరణకు మరింత ప్రోత్సాహకరంకాగ గలదని ఆయన పేర్కొన్నారు. పరిస్థితులన్నీ పరిశీలించి కొత్తగూడెంలో ఉక్కు అలాయి ప్లాంటు ఏర్పాటు అవకాశాలను ఆలోచించాల్సిందిగా ఆయన డా॥ ధర్మతేజకు, రాష్ట్ర ప్రభుత్వానికి సూచన కావిస్తున్నారు.

బొగ్గారో ఉక్కుకర్మాగారం విషయం వెనుకబడినట్లు ప్రస్తుత వాతావరణాన్ని బట్టి తెలుస్తున్నది కాబట్టి విశాఖపట్నంలో ఉక్కుకర్మాగార స్థాపనకే కృషి చేయడం సచివుని రాఘునాథరెడ్డి అన్నారు.

కొత్తగూడెంలో 200 మెగావాట్ల విద్యుదుత్పాదిక కేంద్రం ఏర్పాటునకు డా॥ ధర్మతేజ ముందుకు వచ్చినందుకు శ్రీ రాఘునాథరెడ్డిఆయనను అభినందించారు.

బ్రహ్మపుత్ర వరదలు

గౌహతి, మే 31

బ్రహ్మపుత్రానది వరదల వల్ల తారాబారి పూర్తిగా జలమయమైంది. ఈ గ్రామపు 16 వేల ప్రజ ఆ గ్రామానికి ఆయిదు మైళ్ళ దూరంలో గల బహోరి గ్రామానికి మార్చబడినారు.

అస్సాం రాష్ట్రంలోని జనపనార ఉత్పత్తి కేంద్రాలలో పెద్దదగు తారాబారి వరదలకు గురయి కోసుకోపోవునదట.

తామర, గజ్జి, తదితర చర్మవ్యాధులకు శక్తివంతముగా పనిచేయు
రింగోజోన్
ఆయింట్‌మెంట్ లేక లోషను
RINGOZONE
RINGWORM OINTMENT
జోన్ కెమికల్ కంపెనీ, బొంబాయి-13

నేడే నేడే
మీ హృదయముల పదిల పరచుకోండి: ప్రముఖ భారతీయ ఇంద్రజాలికుడు,
ప్రొఫెసర్: జగదీష్
ప్రపంచ ఖ్యాతి గాంచిన "భూత గృహం"లో
మహత్తరమైన ఇంద్రజాల ప్రదర్శనను తిలకించండి.
నేడు ఉదయం: 11-0 గం.
మోజంజాహి మార్కెట్ నుండి సికింద్రాబాద్ గాంధి విగ్రహంవరకు
అబిడ్ రోడ్, బషీర్‌బాగ్, టాంక్‌బండ్ ద్వారా
కండ్లకు గంతకట్టుకొని మోటార్ సైకిల్ నడుపబడును.
మరియు స్టేజిపైన మహోజ్వల ఇంద్రజాల ప్రదర్శనలు జరుపబడును.
మూడు ఆటలు:
నేడు సా: 7-00
రేపు సా: 3-30 మరియు 7-00 గం.
గగుర్పాటు కల్గించు అత్యద్భుత సాహస కృత్యములు
ఒడలు మరపించు మహత్తర వినోదమునిచ్చు
3 గంటల నృత్య, సంగీత, ఇంద్రజాల, వినోద కార్యక్రమములు.
కన్నుల పండువైన నృత్య ప్రదర్శనలు.
తనూజచే సమర్పించబడును. లతా మంగేష్కర్ గాత్రం.
మహేష్‌కుమార్: ఉత్తమ హాస్యనటుడు.
మనోహర్ కామత్: మరియు బాంబే నలనచిత్ర రంగంలోని నటబృందం.
రవీంద్ర భారతి
టికెట్లు లభించు ప్రదేశములు:—
శారిస్ ల్యాండ్, బషీర్‌బాగ్, హైదరాబాద్ ప్రిన్స్ స్టోర్స్, అబిడ్ రోడ్, హైదరాబాద్, ఆర్. నానక్‌రాం, పత్తర్‌గట్టి, హైదరాబాద్ డ్రెస్ ప్యాలస్, చిక్కడపల్లి, హైదరాబాద్, అమృత్ స్టోర్స్, కాచిగూడ, హైదరాబాద్, అముల్ స్టోర్స్, గాంధీవిగ్రహంవద్ద, సికింద్రాబాద్.
నేడు మాత్రమే.

15 వ ప్రఖ్యాత వారము

1వ స్త్రీ:- "స్నేహం, ఆదరణ, దయ అంటే వాళ్ళనే చెప్పుకోవాలి!"
2వ స్త్రీ:- "ఎవరే వాళ్లు?"
3వ స్త్రీ - "చంపక చెప్పనే రాధా!"
1వ స్త్రీ:- ఎవరా? సుజాత, వసంత, లతలు. "చదువుకున్న అమ్మాయిలు" సినిమాలో ఉన్నారు వెళ్ళి చూచి రండి!
ముగ్గురూ:- అయితే అందరం పోదాం బయలు దేరండి.
అన్నపూర్ణా వారి:
చదువుకున్న అమ్మాయిలు
దీపక్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
—నవయుగ.

సెంట్రల్ రైల్వే

ఉద్యోగ ప్రకటన నెం. 1/1963-64.

ఈ రైల్వేలోని ప్రాథమిక,మాధ్యమిక పాఠశాలల్లో రు. 118-4-170 (ఇబి-200-ఇబి-225 (AS) గ్రేడులో దిగువ నుదాహరించిన అసిస్టెంట్ టీచర్ల పదవులలో నియామకమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

వర్గం నెం.	పదవుల సంఖ్య	బోధనా భాష	ప్రతి డివిజనులోను పదవుల సంఖ్య	
1	6	ఇంగ్లీషు	2 పదవులు-భూసావల్	డివిజన్
			4 పదవులు-సికింద్రాబాద్	,,
2	10	మరాఠీ	2 పదవులు-బీజాపూర్	డివిజన్
			2 పదవులు భూసావల్	,,
			4 పదవులు-షోలాపూర్	,,
			2 పదవులు-సికింద్రాబాద్	,,
3	10	హిందీ	1 పదవి-కొంబాయి	డివిజన్
			2 పదవులు-భూసావల్	,,
			3 పదవులు-నాగపూర్	,,
			3 పదవులు-జబల్‌పూర్	,,
			1 పదవి-ఝాన్సీ	,,
4	3	కన్నడ	2 పదవులు-షోలాపూర్	,,
			1 పదవి-సికింద్రాబాద్	,,
	29		29	

నోటు: 1. నిమ్నజాతులకు 5 పదవులు, కొండతరగతులకు 7 పదవులు రిజర్వు చేయబడివున్నవి.

2. పైన పేర్కొనబడిన 1వ వర్గమునకు ఎదురుగా చూపబడిన పదవులకు మహిళా అభ్యర్థినులు మాత్రమే అర్హులు.

3. ప్రస్తుతానికి యీ పదవులు తాత్కాలికమైనవి. అయితే భాయపరుచుటకు అవకాశం గలదు.

(2) వయఃపరిమితి: 1-6-1962కు 20 సం. పైగాను, 40 సం॥ లోపు వయస్సు వుండవలెను. నిమ్నజాతులు, కొండతరగతులకు 5 సం॥ ఎక్కువ వయఃపరిమితి సడలి పబడును.

(3) కనీస విద్యాయోగ్యతలు:

i) ఎ. సీనియర్ కేంబ్రిడ్జి. ఎస్. ఎస్. సి. మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్ష ప్యాసయి వుండవలెను.

బి. టీచర్స్ ట్రయినింగ్ సర్టిఫికెట్.

సి. పేర్కొనబడిన భాషలో బోధనాశక్తి కలిగి యుండవలెను.

ii) మొదటి వర్గంలోని 4 పదవుల విషయంలో దిగువ నుదాహరించిన అదనపు విద్యాయోగ్యతలు కలిగినట్టి వారికి ప్రాధాన్యత గలదు.

ఎ. హిందీ షిక్షా-షాస్త్ర సనద్ (1955 వరకు ప్యాసయినవారికి) 1955 తరువాత ప్యాసయిన వారికి జూనియర్ హిందీ షిక్షా-షాస్త్ర పరీక్ష మధ్యయ బోధనలో డిప్లొమా లేక ఎస్. టి సి. శిక్షణ విద్యాయోగ్యతకు సమానమైనది.

బి. డ్రాయింగ్ టీచర్స్ లేక డ్రాయింగ్ మాస్టర్ సర్టిఫికెట్ లేక ఆర్టు మాస్టర్స్ సర్టిఫికెట్.

సి. ఫిజికల్ ఎడ్యుకేషనల్ కంటివాలిలో డిప్లొమా.

నోటు: ఇంగ్లీషు బోధనా పాఠశాలల్లో బోధనానుభవం కలిగియున్నట్టి శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు ఎక్కువ గ్రేడులో వేతనము ప్రారంభించబడును.

(4) రు. 118 - 225 (AS) గ్రేడులో బేసిక్ వేతనమునకు అమలులో ఉన్న నిబంధనల ప్రకారం అదనముగా కరువుభత్యం, గృహము మరియు బాధ్యతపెన్సేటరీ అలవెన్సులు, ఉచిత వైద్యము, ప్యాసులు యివ్వబడును.

(5) ఎన్నికయిన అభ్యర్థులు నియామకములోపు నిర్ణీతమైన వైద్య పరీక్ష ప్యాసయి వుండవలెను. ఈ రైల్వేలోని ఏ డివిజనులోని ఏ పాఠశాలలోనైన పదవిపైన నియమించబడవచ్చును.

(6) ఉపాధ్యాయ పదవులకు సెంట్రల్ రైల్వే ప్రత్యేకంగా నిర్ణయించిన దరఖాస్తు ఫారాలలోనే దరఖాస్తులు పెట్టుకోవాలి. ఫారాలను ఒక్క పాకిస్తాన్ ఆ విముక్త జమ్మూ, కాశ్మీర్ ప్రాంతాలు నుండి వచ్చిన శరణార్థులు షెడ్యూల్డు తెగలు కులాల వారికి 25 నయా పైసలు స్వయంగా చెల్లించి పెర్సనల్ ఆఫీసరు (లేబర్ అండ్ వెల్ఫేర్) హెడ్ క్వార్టర్స్ ఆఫీసు సెంట్రల్ రైల్వే బొంబాయి వి. టి. నుండి బొంబాయి, భూసావల్, నాగపూర్, ఝాన్సీ, జబల్పూర్, సోలాపూర్, సికింద్రాబాద్ లలో సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ల నుండి పొందవచ్చు. వయస్సు విద్యార్హతలు అనుభవం. క్రీడలు, ప్రావీణ్యం మొదలైన వాటిని చూపే సర్టిఫికట్ల అటెస్టుచేసి నకళ్ళతోసహా దరఖాస్తులు బొంబాయి వి.టి.లోని సెంట్రల్ రైల్వే పర్సనల్ ఆఫీసర్ (లేబర్ అండ్ వెల్ఫేర్)కు 1963 జూన్ 18వ తేదీ లేక అంతకు ముందుగా కాని అందాలి. షెడ్యూలుతెగలు, కులాల అభ్యర్థులు, తాము ఆయా షెడ్యూలు తెగలు కులాలకు చెందినట్టుగా తెలిపే మేజస్ట్రేట్ అడిషనల్ జిల్లా మేజస్ట్రేటు కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్ లేక అర్హత కలిగిన మరే ఇతర అధికారి సంతకంతో కూడిన సర్టిఫికెట్‌ను పంపాలి.

(7) పరిగణన పొందిన ప్రభుత్వ స్కూళ్ళలో పనిచేస్తున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను తమ అధికారుల ద్వారానే పంపాలి. గడువు ముగిసిన పిమ్మట వారంలోగా అంటే 1963 జూన్ 23 లోగా దరఖాస్తు ఫారాల అసలు ప్రతులు అదే పద్ధతిలో దరఖాస్తుల అడ్వాన్సు కాపీలను స్వీకరించడం జరుగుతుంది. ఎంపిక చేసిన పక్షంలో ఈ రైల్వేలో వెంటనే నియామకానికి అంగీకరించగలమంటూ తమ పైఅధికారుల నుండి సర్టిఫికెట్‌ను ప్రస్తుతం ఉద్యోగంలోఉన్న అభ్యర్థులు పంపాలి.

(8) దరఖాస్తు ఫారము మూడవ పేజీలో "అభ్యర్థి భర్తి చేయవలసిన క్లాస్ లేషన్" అన్న శీర్షిక క్రింద అభ్యర్థి సంతకం ప్రక్కగా అభ్యర్థులు తమ ఇటీవలి ఫొటో పాస్‌పోర్టు సైజు దానిపై సంతకం చేసి అంటించాలి. అభ్యర్థి సంతకంతోసహా అతని తాజా ఫొటో లేని దరఖాస్తులు అంగీకరించబడవు.

(9) అభ్యర్థులు దరఖాస్తు ఫారముల ఖరీదు కింద పోస్టు స్టాంపులు కాని పోస్టల్ ఆర్డర్లను కాని పంపరాదు.

(10) దరఖాస్తుల విషయమై ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరాల జరపరాదు. ఏ విధమైన లోపాయకారి యత్నాలు జరిగినా అభ్యర్థి అర్హతను తోలగిస్తాము. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు తమ స్వంత ఖర్చులపై రావలసి ఉంటుంది. షెడ్యూలు తెగలు, కులాల అభ్యర్థులకు మాత్రమే పాసులు జారీ చేయబడతాయి. ఫలితాలు బొంబాయి వి. టి. లోను హెడ్ క్వార్టర్స్ ఆఫీసు బొంబాయి భూసావల్ నాగపూర్ ఝాన్సీ, జబల్ పూర్, షోలాపూర్, సికిందరాబాద్ డివిజనల్ సూపరింటెండెంట్ల ఆఫీసులలోను నోటీసు బోర్డులలో ప్రకటించబడతాయి.

ప్రకటన

హైదరాబాద్ గన్‌ఫౌండ్రీలోని గవర్నమెంట్ హ్యాండి క్రాఫ్ట్సు మరియు కాటేజి ఇండస్ట్రీస్ ఎంపోరియంలో 5-6-1963 ఉ॥ 11-0 గం. 237 ఖాకి నమూనాలు వేలంలో అమ్మబడును. వీటిని వేలంలో కొనుటకు ఉద్దేశ్యముగలవారు పని రోజులలో ఉ॥ 10-30 సా॥ 5-0 గం. మధ్య నమూనాలు తనిఖీ చేసుకొనుటకు లభించును. ఎంపోరియం మేనేజరును స్వయంగా కలిసి నిబంధనలు, షరతులు, ఇతర వివరములను పొందవచ్చును.

డైరెక్టర్ తరపున
వాణిజ్య పరిశ్రమలు